RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:156 TUESDAY ,NOVEMBER 17 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :156 మంగళవారం, నవంబర్ 17, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

సిరిసిల్ల గుండెలో కేటీఆర్

అభిమాన నేత కోసం గంటల తరబడి యువత నిరీక్షణ.!

ఐదు గంటల పాటు సాగిన సుడిగాలి పర్యటనలో అడుగడుగునా నీరాజనాలు

మహిళలు, చిన్నారుల ఆత్మీయ స్వాగతంతో ఉప్పొంగిన ప్రజానేత



తెలంగాణ పత్రిక ప్రతినిధి: సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత, తమ ప్రియతమ నాయకుడు కేటీఆర్ రాకతో సిరిసిల్ల నియోజకవర్గం జనసంద్రమైంది. సుమారు ఐదు గంటల పాటు సాగిన ఆయన పర్యటన ఆద్యంతం అపూర్వ జనస్పందనతో, పండుగ వాతావరణాన్ని తలపించింది. కన్నబిడ్డలా ఆదరించే సిరిసిల్ల ప్రజలు, ముఖ్యంగా యువత తమ అభిమాన నాయకుడిని కళ్లారా చూసేందుకు, ఆయనతో ఒక్క సెల్ఫీ దిగేందుకు గంటల తరబడి ఓపికగా నిరీక్షించడం కేటీఆర్‌కు ఉన్న అసాధారణ ప్రజాదరణకు అద్దం పట్టింది. **మిగతా2లో**

కేంద్రం కరుణించేనా?

ప్రధాని ముందు తెలంగాణ డిమాండ్ల చిట్టా



కరవు సాయం, సాగునీటి ప్రాజెక్టులు, మెట్రో రెండో దశ ఇందిరమ్మ ఇళ్లకు నిధులు అడిగిన ముఖ్యమంత్రి..?

తెలంగాణ పత్రిక రాజకీయ విశ్లేషణాత్మకమైన స్పెషల్ స్టోరీ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన మరోసారి రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు కేంద్రబిందువైంది. ప్రధాని నరేంద్ర మోదీతో ఆదివారం సమావేశమైన ఆయన, రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి ఈ భేటీలో పాల్గొన్నారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, నిధుల విడుదలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. అయితే ఈ భేటీ తర్వాత కేంద్రం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా **మిగతా2లో**

కొత్త ఇంఛార్జి బీఎం సందీప్‌కు సవాళ్ల స్వాగతం..



పదవుల భర్తీ, వర్గపోరు నివారణే అసలు పరీక్ష..!

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జిగా మీనాక్షి నట రాజన్ స్థానంలో కొత్తగా నియమితులైన బీఎం సందీప్‌పై రాబోయే రెండేళ్ల పాటు కీలక బాధ్యతలు ఉన్నాయి.



మొయినాబాద్ టీపీఓ గుండు వాణి ఇంట్లో

ఏసీబీ సోదాలు..!

రూ.6.76 కోట్ల అక్రమాస్తుల గుర్తింపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మహబూబ్‌నగర్, జనగామ జిల్లాల్లోని 8 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణి నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. గుండు -**2లో**

ఇక పల్లె గడపకు హైస్పీడ్ ఇంటర్నెట్



రూ.3,185 కోట్లతో టి-ఫైబర్ పరుగులు..

కేంద్రంతో కీలక ఒప్పందం..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను అందించేందుకు 'భారత్‌నెట్' ప్రాజెక్టును వేగవంతం చేసింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.3,185 కోట్లు మంజూరు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను విస్తరించే దిశగా మరో అడుగు పడింది. సవరించిన 'భారత్‌నెట్' పథకం కింద, కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిజిటల్ భారత్ నిధి, టి-ఫైబర్ మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించడంతో **మిగతా2లో**

చలికాలం తగు జాగ్రత్తలు తీసుకుంటేనే ఆరోగ్యం..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ రాత్రిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలి మరింత ముప్పేపే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, చర్మ సంబంధిత రుగ్మతలు ప్రబలే ప్రమాదముంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలపై చలి ప్రభావం అధికంగా ఉంటుందని, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఫ్లూ జ్వరం వంటి సమస్యలు చుట్టుముట్టే అవకాశం **మిగతా2లో**

యాసంగిలో తగ్గిన నీటి నిల్వలు ఆరుతడి పంటల వైపే మొగ్గు చూపుతున్న రైతన్నలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

యాసంగిలో వరిసాగుపై తీవ్ర ప్రభావం ఆరుతడి పంటల వైపే ఆసక్తి చూపుతోన్న రైతన్నలు..! వరి సాగుకు తెలంగాణలో రైతుల నుంచి పెద్దగా ఆసక్తి కనబడటం లేదు. యాసంగిలో ఆరుతడి పంటల వైపే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో యాసంగిలో వరిసాగుపై తీవ్ర ప్రభావం పడుతోంది. వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో అడుగంటిన నిల్వలు, భూగర్భ జలాల నీటిమట్టం తగ్గడం, విద్యుత్తు కొరత, దీనికి తోడు ఆయకట్టు కింద సాగు నీరు సరఫరా చేసే పరిస్థితులు కనిపించడం లేదంటూ ప్రభుత్వం చేస్తున్న ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో సీజన్ ప్రారంభమై 10 రోజులు కావస్తున్నా రైతులు వరి సాగుకు ఏ మాత్రం మొగ్గు చూపడం లేదు. గతేడాది ఇదే సమయానికి లక్ష ఎకరాల్లో వరి సాగు ప్రారంభం కాగా, ఈసారి బోరుబావుల్లో నీటి సౌకర్యం ఉన్న చోట్ల **మిగతా2లో**



పట్టభద్రుల ఎమ్మెల్సీ సమరం రికార్డు స్థాయిలో 6 లక్షలకు చేరుకున్న ఓటరు దరఖాస్తులు.. వేడెక్కిన రాజకీయం..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో రాబోయే పట్టభద్రుల శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఈసారి ఓటరు నమోదుకు ఊహించని స్థాయిలో స్పందన లభించింది. ఈ నియోజకవర్గంలో ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తుల సంఖ్య దాదాపు 6 లక్షలకు (5,99,419) చేరుకుంది.ప్రస్తుత ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29, 2027న ముగియనున్న నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఆదేశాల **మిగతా2లో**

హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో

భారీ అగ్నిప్రమాదం



- ప్లాట్‌ఫారాలు 5, 6 మధ్య నిలిపి ఉంచిన ఖాళీ కోచ్‌లో చెలరేగిన మంటలు
- సకాలంలో స్పందించి మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
- కోచ్ ఖాళీగా ఉండటంతో తప్పిన పెను ప్రమాదం
- ప్రమాదానికి గల కారణాలపై దక్షిణ మధ్య రైల్వే దర్యాప్తు

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో సోమవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్టేషన్‌లోని 5, 6 నంబర్ ప్లాట్‌ఫారాల మధ్య ట్రాక్‌పై నిలిపి ఉంచిన ఒక ఖాళీ రైలు బోగీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అయితే ప్రమాదం జరిగిన సమయంలో ఆ బోగీలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ముప్పు తప్పింది. సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో రైలు బోగీ నుంచి దట్టమైన పొగలు, మంటలు ఎగిసిపడటాన్ని గుర్తించిన స్టేషన్ **మిగతా2లో**

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

కేంద్రం కరుణించేనా? ప్రధాని ముందు తెలంగాణ డిమాండ్ల చిట్టా

ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, నిధుల విడుదలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. అయితే ఈ భేటీ తర్వాత కేంద్రం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. దీంతో వినతులు ఫలిస్తాయా అనే ప్రశ్న ఇప్పుడు అందరిలో నెలకొంది.

కరవు సాయం కోసం భారీ వినతి

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, వాటిని ఎదుర్కొనేందుకు రూ.30 వేల కోట్ల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ప్రధానిని కోరినట్లు సమాచారం. వ్యవసాయ రంగానికి అదనంగా 1,500 మెగావాట్ల విద్యుత్తు, రైతులకు సరిపడా ఎరువులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వీబీజీ రాంజీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో అదనంగా 50 రోజుల ఉపాధి కల్పించాలని కూడా కోరారు. పంటలు ఎండుతున్న వేళ రైతులకు తక్షణ ఊరట కలిగించే చర్యలు అవసరమన్నది ప్రభుత్వ వాదన.

సాగునీటి ప్రాజెక్టులపై జోక్యం కోరిక

తుమ్మిడిహెట్టి, సమ్మక్క సారక్క, సీతమ్మ సాగర్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల విషయంలో కేంద్రం జోక్యం చేసుకుని సహకరించాలని ముఖ్యమంత్రి వినతిపత్రం అందజేశారు. భేటీ అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి కేంద్ర సహకారం కోరామని తెలిపారు.

మెట్రో, రీజినల్ రింగ్ రోడ్డు అనుమతులు ఎక్కడ?

రాజధాని అభివృద్ధికి కీలకమైన హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర సహకారం అందించాలని ముఖ్యమంత్రి మరోసారి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఏడు కారిడార్లలో 122.9 కిలోమీటర్ల విస్తరణకు రూ.38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించింది. కొన్ని కథనాల ప్రకారం 76.4 కిలోమీటర్ల మేర ఐదు కారిడార్లకు కేంద్రం ఆమోదం లభించినట్లు చెబుతున్నారు. దీనిపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది. మొత్తం ప్రణాళికకు అనుమతి ఇంకా పెండింగ్‌లోనే ఉందని మరికొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు విషయంలోనూ ఇదే పరిస్థితి. ఉత్తర భాగంలో 90 శాతానికి పైగా భూసేకరణ పూర్తయిందని, దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులను కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందజేశామని ప్రభుత్వం గతంలో వివరించింది. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు ఉండే దక్షిణ కారిడార్ కూడా అంతే కీలకమని, రెండు భాగాలకూ ఒకేసారి ఆమోదం తెలపాలని కోరింది. పెండింగ్ అనుమతులు ఇంకా రాకపోవడంతో పనుల వేగం మందగిస్తోందన్న అభిప్రాయం అధికార వర్గాల్లో వినిపిస్తోంది.

ఇందిరమ్మ ఇళ్లు, ప్రత్యేక ఆహ్వానాలు

పేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు అదనపు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి కోరారు. త్వరలో జరగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌తో పాటు, రాష్ట్రంలో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ప్రారంభోత్సవానికి హాజరు కావాలని ప్రధానిని ఆహ్వానించారు. ఈ క్రీడలు ఈ నెల 22వ తేదీ వరకు జరుగుతాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

ఇప్పుడు ముందున్న ప్రశ్న

ముఖ్యమంత్రి వినతుల జాబితా సుదీర్ఘంగా ఉన్నా, కేంద్రం స్పందనే ఇప్పుడు కీలకం. కరవు సాయం, ప్రాజెక్టుల అనుమతులు, పెండింగ్ నిధుల విడుదల వంటి అంశాల్లో స్పష్టమైన హామీ వస్తే రాష్ట్రానికి పెద్ద ఊరట లభిస్తుంది..

మొయినాబాద్ టీపీఓ గుండు వాణి ఇంట్లో ఏసీబీ సోదాలు..!

గుండు వాణిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అధికారులు ఉదయం 6 గంటల నుంచే హైదరాబాద్, మహబూబ్‌నగర్, జనగామ జిల్లాల్లోని 8 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. గుండు వాణి నివాసం, కార్యాలయంతో పాటు ఆమె బంధువులు, అనుచరుల ఇళ్లలో విస్తృతంగా జరిగిన ఈ దాడుల్లో సుమారు రూ.6.76 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను గుర్తించారు. అత్తాపూర్‌లో సుమారు రూ.2.45 కోట్ల విలువైన జీ ప్లస్ 2 భవనం, రూ.63 లక్షల విలువైన మరో ప్లాట్, జడ్చర్ల, పాలకుర్తిలో రూ.87.67 లక్షల విలువైన రెండు ఓపెన్ ప్లాట్లు, మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండలంలో రూ.29.70 లక్షల విలువైన వ్యవసాయ భూములు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటితో పాటు షేర్లలో రూ.1.30 కోట్లు, తుల్జా భవానీ వైన్స్‌లో రూ.50 లక్షల పెట్టుబడులు ఉన్నట్లు తేల్చారు. అలాగే రూ.5.47 లక్షల నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ.7.97 లక్షల నిల్వలు, 175.1 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.5.10 లక్షల విలువైన గృహోపకరణాలను సోదాల్లో గుర్తించారు. రూ.50 లక్షల విలువైన రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. గత సెప్టెంబర్ 30న పంచాయతీ కార్యదర్శి ద్వారా రూ.75 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా గుండు వాణి ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆ ట్రాప్ కేసు విచారణలో భాగంగా ఆమెకు సంబంధించిన ఆస్తుల పత్రాలు బయటపడటంతో అధికారులు అక్రమాస్తులపై దృష్టి సారించి తాజా సోదాలు నిర్వహించారు. పత్రాల్లో ఉన్న ఆస్తుల విలువకు, ఆమెకు వచ్చే ఆదాయానికి భారీగా తేడా ఉండటంతో హైదరాబాద్‌లో 4, మహబూబ్‌నగర్‌లో 4 ప్రాంతాల్లో తనిఖీలు చేశామని ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. ఆమెకు సంబంధించిన స్థిరాస్తులు, ప్లాట్లు, ఆర్థిక లావాదేవీలు, ఆదాయ వనరులపై పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు...

కొత్త ఇంఛార్జి బీఎం సందీప్‌కు సవాళ్ల స్వాగతం..

ప్రస్తుతం పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తుతున్న వేళ నాయకులందరినీ సమన్వయపరిచే గురుతర బాధ్యత ఆయనపైనే పడింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు మూడు ఖాళీ అవుతున్న శనివారం రోజే ఆయనను ఏఐసీసీ తెలంగాణ ఇంఛార్జిగా నియమించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మూడు ఎమ్మెల్సీ స్థానాల కోసం కనీసం 30 మందికి పైగా నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సామాజిక వర్గాల సమతూకం పాటిస్తూ అభ్యర్థులను ఎంపిక చేయాల్సిన బాధ్యత నూతన ఇంఛార్జిపైనే ఉంది. మరోవైపు వచ్చే మార్చిలోగా రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటిలో కాంగ్రెస్ మద్దతుతో బరిలోకి దిగుతున్న సామ రామ్మోహన్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలను గెలిపించేందుకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను సమన్వయపరచడం సందీప్ ముందున్న మరో ప్రధాన కర్తవ్యం.

నామినేటెడ్ పదవుల భర్తీకి ఎదురుచూపులు

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత భర్తీ చేసిన పలు కార్పొరేషన్లు, నామినేటెడ్ పదవుల రెండేళ్ల కాలపరిమితి గత జులై నెలలోనే ముగిసింది. పదవీకాలాన్ని మరోసారి పొడిగించాలని ప్రస్తుత ఛైర్మన్లు సీనియర్ నేతలపై ఒత్తిడి తెస్తున్నారు. అయితే పార్టీ కోసం కష్టపడిన కొద్దిమందికి మాత్రమే పొడిగింపు ఇచ్చి, మిగిలిన స్థానాలను కొత్తవారికి కేటాయించాలని అధిష్ఠానం భావిస్తోంది. ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాల్సిన బాధ్యత సందీప్‌పై ఉంది. ఇటీవల పీసీసీ అధికార ప్రతినిధులను నియమిస్తూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రకటించిన జాబితాను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సాంకేతిక కారణాలతో నిలిపివేశారు. ఏఐసీసీ ఆమోదం తర్వాతే నియామకాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. అయితే తమ అనుచరులకు కూడా అవకాశం కల్పించాలని జిల్లాల ఎమ్మెల్యేలు, ఎంపీలు కోరుతుండటంతో అందరినీ సంతృప్తిపరిచేలా కొత్త జాబితాను రూపొందించాల్సి ఉంది.

అలాగే పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవుల కోసం బడా నేతలు పోటీ పడుతుండగా, పూర్తిస్థాయి రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా నియమించాల్సి ఉంది. అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండేళ్ల గడువు మాత్రమే ఉన్నందున సమర్థులకు పదవులు అవసరం ఉంది.

అనుభవమే అండగా.. సమన్వయమే లక్ష్యంగా

సందీప్ గతంలో ప్రత్యక్ష ఎన్నికల్లో ఎంపీగా గానీ, ఎమ్మెల్యేగా గానీ పోటీ చేయనప్పటికీ గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాల కాంగ్రెస్ ఇంఛార్జిగా పనిచేసిన విశేష అనుభవం ఆయనకు ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్నిహిత సమన్వయంతో పనిచేస్తూనే, నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, స్థానిక నేతల మధ్య నెలకొన్న విభేదాలను చక్కదిద్దాల్సి ఉంది. ఇటీవల సంగారెడ్డి డీసీసీ పదవి భర్తీ విషయంలో మంత్రి, ఎమ్మెల్యే మధ్య తలెత్తిన వివాదం చర్చనీయాంశమైంది. ఇలాంటి అంతర్గత చికాకులను పరిష్కరించి, పార్టీ శ్రేణులను రాబోయే ఎన్నికలకు సన్నద్ధం చేయడమే బీఎం సందీప్ ముందున్న అసలు పరీక్ష...

ఇక పల్లె గడపకు హైస్పీడ్ ఇంటర్నెట్

తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను అందించేందుకు 'భారత్‌నెట్' ప్రాజెక్టును వేగవంతం చేసింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.3,185 కోట్లు మంజూరు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను విస్తరించే దిశగా మరో అడుగు పడింది. సవరించిన 'భారత్‌నెట్' పథకం కింద, కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిజిటల్ భారత్ నిధి, టి-ఫైబర్ మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించడంతో ప్రతి గ్రామీణ కుటుంబానికి హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను అందించాలనే కల సాకారానికి మరింత దగ్గరైంది. ఈ కార్యక్రమం ఇప్పటికే పెద్దపల్లి, నారాయణపేట, సంగారెడ్డి జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్‌లో అందుబాటులోకి తెచ్చిన ఏఐ ల్యాబ్ సేవలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఈ కొత్త ఒప్పందంతో గతంలో టి-ఫైబర్‌కు ఎదుర్కొన్న నిధుల కొరత సమస్య పరిష్కారమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం భారత్‌నెట్ పథకాన్ని ప్రారంభించింది. టి ఫైబర్ ద్వారా గ్రామాల్లో డక్ట్ వైర్ ఏర్పాటు చేసి, ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను అందించడమే దీని లక్ష్యం. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 1,179 గ్రామ పంచాయతీలు, 482 ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్నెట్ సేవలు అందుబాటులో ఉన్నాయి. మిగిలిన గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు కూడా టీ ఫైబర్ కనెక్షన్లను విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా రూ. 3,185 కోట్ల నిధులను కేటాయించడానికి ఆమోదం తెలపడంతో సేవల విస్తరణకు అడ్డుగా ఉన్న ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయాయి.

సరసమైన ధరకే సేవలు

ఇంటర్నెట్ కనెక్షన్ అవసరమైన రూటర్స్, కేబుళ్లు, ఇతర సామగ్రి కొనుగోలు చేయనున్నారు. దీని ద్వారా ఉమ్మడి జిల్లాలోని వినియోగదారులకు సరసమైన ధరకే హై-స్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుతాయి. ఇళ్లలో కంప్యూటర్లు, టెలివిజన్ల కోసం 4జీ, 5జీ నెట్‌వర్క్ సౌకర్యం లభిస్తుంది. ప్రస్తుతం గ్రామాల్లో ఫైబర్ పైపులు దెబ్బతింటున్నాయి. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల సేవలు పరిమితంగా లేదా సరిగ్గా అందడం లేదు. ఇప్పుడు తీసుకున్న ఈ కొత్త చర్యల ద్వారా సేవల్లో మెరుగైన మార్పులు రానున్నాయి.

జిల్లాల వారీగా కనెక్షన్ల వివరాలు జిల్లా పంచాయతీలు । ప్రభుత్వ కార్యాలయాలు
కరీంనగర్ 308 140
పెద్దపల్లి 252 102
జగిత్యాల 365 140
సిరిసిల్ల 254 100

చలికాలం తగు జాగ్రత్తలు తీసుకుంటేనే ఆరోగ్యం..!

ఈ నేపథ్యంలో శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, చర్మ సంబంధిత రుగ్మతలు ప్రబలే ప్రమాదముంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలపై చలి ప్రభావం అధికంగా ఉంటుందని, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఫ్లూ జ్వరం వంటి సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ఆస్తమా, సీవోడీపీ, అలర్జీలు, న్యుమోనియా వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడేవారికి ఈ కాలం మరింత ఇబ్బందికరంగా మారుతుంది. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, ఫీవర్ ఆసుపత్రులకు వస్తున్న రోగులలో చాలా మంది వైరల్ సంబంధిత సమస్యలతోనే వస్తున్నారు. అయితే, తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని ప్రభుత్వ వైద్యులు

చర్మ సంరక్షణ ఇలా..

శీతాకాలంలో పొడి చర్మం ప్రధాన సమస్యగా మారుతుంది. దీనివల్ల ఒంటిపై దురద, దద్దుర్లు, పుండ్లు ఏర్పడుతుంటాయి. పిల్లల నుంచి పెద్దల వరకు ఈ సమస్య సాధారణమే. కాళ్లు, చేతులకు ఆయిల్?తో కూడిన మాయిశ్చరైజర్లు లేదా వెన్నను ఉపయోగించాలి. ముఖానికి మాత్రం వాటర్? బేస్డ్? మాయిశ్చరైజర్‌లను వాడాలి. మరీ వేడిగా లేదా మరీ చల్లగా ఉండే నీటితో స్నానం చేయకూడదు. షుగర్, థైరాయిడ్ వంటి సమస్యలు ఉన్నవారికి చర్మ సమస్యలు వస్తే ఆలస్యం చేయకుండా వెంటనే చర్మ వైద్యులను సంప్రదించాలి.

ఉదయపు నడకకు స్వస్తి పలకాలి

ఎలాంటి రక్షణ లేకుండా చలిలో బయటకు వెళితే 'బెల్స్?పాల్సీ' వచ్చే ప్రమాదముంది. ముఖ్యంగా 50-60 ఏళ్లు పైబడిన వారు మరింత అప్రమత్తంగా ఉండాలి. చల్లని గాలి చెవుల ద్వారా ప్రవేశించి నాడులను ప్రభావితం చేయడం వల్ల ముఖం ఒక వైపునకు లాగేసినట్లు అయ్యే ప్రమాదం ఉంది. ఈ కాలంలో ఉదయం 5 నుంచి 7 గంటల మధ్య చలిలో నడవడం వంటి వ్యాయామాలను మానుకోవడమే ఉత్తమం.

పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

చల్లని వాతావరణం చిన్న పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. జలుబు, దగ్గు, జ్వరం, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు వంటివి వేధిస్తాయి. ఈ కాలంలో తక్కువ బరువు ఉన్న, నెలలు నిండని శిశువులలో 'హైపోథెర్మియా' (ఒళ్లు చల్లబడటం) ప్రధాన సమస్యగా మారుతుంది. కాబట్టి చంటి పిల్లలను ఎల్లప్పుడూ వెచ్చని వాతావరణంలో ఉంచాలని నిపుణులు సూచిస్తున్నారు.

వేడి వేడి ఆహారమే శ్రీరామరక్ష

శీతాకాలంలో ఆహారపు అలవాట్లలో తగిన మార్పులు చేసుకోవడం మంచిది. ఎల్లప్పుడూ ఇంట్లో వండిన వేడి వేడి ఆహారాన్ని తీసుకోవాలి. తేలికగా, సులభంగా జీర్ణమయ్యే పదార్థాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. భోజనంలో కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు, చికెన్, తృణధాన్యాలను విరివిగా చేర్చుకోవాలి. వేడి వేడి సూప్‌లు తీసుకోవడం ద్వారా శరీర ఉష్ణోగ్రత వెచ్చగా ఉంటుంది. అలాగే ఈ కాలంలో లభించే తాజా పండ్లను తినడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు...

సిరిసిల్ల గుండెలో కేటీఆర్

యువతలో వెల్లువెత్తిన అభిమానం

పర్యటనలో కేటీఆర్ అడుగుపెట్టిన ప్రతిచోటా యువత కేరింతలు, జయజయధ్వానాలతో హోరెత్తించారు. తమ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే నాయకుడితో ఒక్క ఫోటో అయినా తమ ఫోన్లలో బంధించాలన్న తపనతో యువతీయువకులు పోటీపడ్డారు. ఎంతో ఓపికతో, చిరునవ్వుతో ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ కేటీఆర్ సెల్ఫీలకు పోజులివ్వడంతో యువత ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

అడుగడుగునా ఆత్మీయ స్వాగతం

సిరిసిల్ల రూపురేఖలను మార్చిన నాయకుడికి మహిళలు, చిన్నారులు, వృద్ధులు అడుగడుగునా పుష్పగుచ్ఛాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. ఐదు గంటల పాటు నిర్విరామంగా సాగిన ఈ పర్యటనలో కేటీఆర్ చూపిన ఉత్సాహం పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపింది. పర్యటన ముగిసిన తర్వాత కూడా గంటల తరబడి కేటీఆర్ రాక గురించే చర్చించుకోవడం, ఆయనపై ప్రజలకు ఉన్న చెక్కుచెదరని ప్రేమాభిమానాలకు నిదర్శనంగా నిలిచింది...

యాసంగిలో తగ్గిన నీటి నిల్వలు ఆరుతడి పంటల వైపే మొగ్గు చూపుతున్న రైతన్నలు..

ఎల్‌నినో ప్రభావంతో యాసంగిలో వరిసాగుపై తీవ్ర ప్రభావం పడుతోంది. వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో అడుగంటిన నిల్వలు, భూగర్భ జలాల నీటిమట్టం తగ్గడం, విద్యుత్తు కొరత, దీనికి తోడు ఆయకట్టు కింద సాగు నీరు సరఫరా చేసే పరిస్థితులు కనిపించడం లేదంటూ ప్రభుత్వం చేస్తున్న ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో సీజన్ ప్రారంభమై 10 రోజులు కావస్తున్నా రైతులు వరి సాగుకు ఏ మాత్రం మొగ్గు చూపడం లేదు. గతేడాది ఇదే సమయానికి లక్ష ఎకరాల్లో వరి సాగు ప్రారంభం కాగా, ఈసారి బోరుబావుల్లో నీటి సౌకర్యం ఉన్న చోట్ల పరిమిత విస్తీర్ణంలో మాత్రమే రైతులు వరి నాట్లు వేశారని, 1.70 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేశారని తెలంగాణ వ్యవసాయ శాఖ వెల్లడించింది.

మొత్తం సాగు విస్తీర్ణంలోనూ తగ్గుదల

వర్షాభావ పరిస్థితులు మొత్తం సాగు విస్తీర్ణంపైనా తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. గతేడాది ఇదే సమయానికి 5.60 లక్షల ఎకరాల్లో వరిని సాగు చేయగా, వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారమే ఈసారి 3.90 లక్షల ఎకరాలు తక్కువగా సాగైనట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో 8 శాతం మేరకు పంట విస్తీర్ణం తగ్గుదల కాగా, వరి విస్తీర్ణం ఏకంగా 18 శాతం వరకూ తగ్గింది.

యాసంగి సీజన్?లోనూ అదే తీరు కన్పిస్తోంది. సాధారణంగా రైతులు అక్టోబర్ నెలాఖరు నుంచే వరినార్లు పోసి, నవంబర్ మొదటి వారం నుంచి నాట్లు వేయడం ప్రారంభిస్తారు. ఈసారి 10వ తేదీ మంగళవారం వరకు ఎక్కడా నాట్ల ఊసేలేదు. నిజామాబాద్?, మరికొన్ని జిల్లాల్లో ఇప్పుడిప్పుడే నార్లు పోస్తున్నారని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

నూనె గింజలు, పప్పుధాన్యాల వైపు మొగ్గు

యాసంగిలో రైతులు ఎక్కువగా నూనె గింజలు, పప్పుధాన్యాలను సాగు చేయడానికే మొగ్గు చూపుతున్నారు. ఇప్పటి వరకు 66,532 ఎకరాల్లో నూనె గింజలు వేయగా, ఇందులో వేరుశనగ 63,306, కుసుమలు 2,373 ఎకరాల్లో సాగు అవుతున్నాయి. 57,337 ఎకరాల్లో పప్పు ధాన్యాలను వేశారు. ఇందులో శనగలు 42,366 ఎకరాలు, మినుములు 11,600, పెసలు 2,006 ఎకరాల్లో, కందులు, ఉలవలు, బెబ్బర్లు అక్కడక్కడా సాగవుతున్నాయి. మరో 21,044 ఎకరాల్లో మొక్కజొన్న, 12,124 ఎకరాల్లో జొన్నలు సాగు చేస్తున్నారు. మిగిలిన విస్తీర్ణంలో పశుగ్రాసం వంటి ఇతర పంటలు వేశారు...

పట్టభద్రుల ఎమ్మెల్సీ సమరం రికార్డు స్థాయిలో 6 లక్షలకు చేరుకున్న ఓటరు దరఖాస్తులు.. వేడెక్కిన రాజకీయం..!

ప్రస్తుత ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29, 2027న ముగియనున్న నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండు నెలల క్రితం ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. తొలుత ఈ ప్రక్రియ కొంత మందకొడిగా సాగినప్పటికీ, ఎన్నికల అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, ప్రచారం నిర్వహించడంతో పట్టభద్రుల్లో చైతన్యం వచ్చింది. మొన్నటి వరకు 2.5 లక్షలుగా ఉన్న దరఖాస్తుల సంఖ్య, కేవలం చివరి రెండు వారాల్లోనే రెట్టింపై ఏకంగా 6 లక్షల మార్కును తాకింది.

దరఖాస్తుల పరిశీలన, తుది జాబితాపై కసరత్తు

అందిన సమాచారం ప్రకారం, మొత్తం దరఖాస్తులలో ఇప్పటివరకు 2,57,309 దరఖాస్తులకు ఎన్నికల అధికారులు ఆమోదం తెలిపారు. మిగిలిన దాదాపు 3.42 లక్షల దరఖాస్తులు ప్రస్తుతం పరిశీలన (పెండింగ్) దశలో ఉన్నాయి. వీటిని వేగంగా పరిశీలించి, మరికొన్ని రోజుల్లోనే తుది ఓటర్ల జాబితాను విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలు

ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలోని 9 కొత్త జిల్లాల నుండి వచ్చిన దరఖాస్తుల గణాంకాలు ఈ విధంగా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 1,51,777 దరఖాస్తులు రాగా, మేడ్చల్ మల్కాజిగిరిలో 1,43,039, హైదరాబాద్‌లో 1,02,946 దరఖాస్తులు నమోదయ్యాయి. అలాగే మహబూబ్‌నగర్ జిల్లాలో 45,489, నాగర్‌కర్నూల్‌లో 43,638, వికారాబాద్‌లో 40,125, వనపర్తిలో 29,274, జోగులాంబ గద్వాల్‌లో 22,986, నారాయణపేట జిల్లాలో 20,145 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 5,99,419 దరఖాస్తులలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల నుండే దాదాపు 4 లక్షలకు పైగా దరఖాస్తులు రావడం గమనార్హం.

రాజకీయ పార్టీల వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక

ఓటర్ల సంఖ్య భారీగా పెరగడంతో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. విద్యావంతులు, ఉద్యోగులు, యువత తీర్పు తమకు అనుకూలంగా మలుచుకునేందుకు పార్టీలు ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో ముందంజలో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ పట్టభద్రుల స్థానం నుండి సామ రామ్మోహన్ రెడ్డిని, అలాగే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల స్థానం నుండి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని తమ అభ్యర్థులుగా పార్టీ ఇప్పటికే ప్రకటించింది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సైతం అభ్యర్థుల ఖరారు ప్రక్రియను దాదాపు పూర్తి చేసినట్లు పార్టీ వర్గాల సమాచారం. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ స్థానం నుండి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పేరును అధిష్ఠానం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. దీనిపై మరికొన్ని రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడనుంది. మరోవైపు, వరంగల్, ఖమ్మం, నల్గొండ స్థానం నుండి బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతకు అవకాశం ఇవ్వాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించినట్లు సమాచారం. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ (బీ=ా) పార్టీ మాత్రం అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ఆ పార్టీ తరపున బరిలో నిలిచే అభ్యర్థులెవరనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. త్వరలోనే అభ్యర్థులపై కసరత్తు పూర్తి చేసి ప్రకటించే అవకాశం ఉంది. మొత్తానికి, ఓటర్ల నమోదు ప్రక్రియ ముగింపు దశకు చేరుకోవడం, ప్రధాన పార్టీల అభ్యర్థుల పేర్లు తెరపైకి రావడంతో రాష్ట్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయ వాతావరణం ఇప్పుడే వేడెక్కింది...

హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం

స్టేషన్‌లోని 5, 6 నంబర్ ప్లాట్‌ఫారాల మధ్య ట్రాక్‌పై నిలిపి ఉంచిన ఒక ఖాళీ రైలు బోగీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అయితే ప్రమాదం జరిగిన సమయంలో ఆ బోగీలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ముప్పు తప్పింది. సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో రైలు బోగీ నుంచి దట్టమైన పొగలు, మంటలు ఎగసిపడటాన్ని గుర్తించిన స్టేషన్ సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. ఆలస్యం చేయకుండా 6:35 గంటలకు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్,16 (తెలంగాణ పత్రిక)





అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్ బి.శ్రీరాములుతో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన ప్రజలు తాము గత 40 సంవత్సరాల క్రితం వీర్లపల్లి గ్రామం వద్ద వర్షం నీరు వెళ్ళుటకు రెండు పైపులతో నిర్మాణం చేశామని, పైపుల స్థానంలో బ్రిడ్జి నిర్మాణం చేసి సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రామగుండం2 జనరల్ మేనేజర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం అల్లిపూర్ రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన మూట. రాధ తాను వికలాంగురాలునని తన భర్త ఎలుగు. కుమార్ తనను, తమ పిల్లల బాగోగులు చూసుకోవడం లేదని దరఖాస్తు చేసుకోగా తాసిల్దార్ సుల్తానాబాద్ కి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన సామ. తిరుపతి తాను దివ్యాంగుడినని చేయూత పథకం కింద కొత్త పెన్షన్ మంజూరు కోరుతూ దరఖాస్తు చేసుకోగా గ్రామీణ అభివృద్ధి అధికారి కి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామానికి చెందిన దుబ్బాకుల. శారద తాను నిరుపేద కుటుంబానికి చెందిన దివ్యాంగురాలునని తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

-బాలల భద్రత, సంక్షేమం, హక్కులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

-బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై హింస, వేధింపుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-చిల్డ్రన్స్ డే వీక్‌లో భాగంగా సిగ్నేచర్ క్యాంపెయిన్, ఫోటో ఫన్ బూత్ ప్రారంభం

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)





బాలల హక్కుల పరిరక్షణ, బాలల భద్రత, సంక్షేమం పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు.సోమవారం చిల్డ్రన్స్ డే వీక్ వేడుకల్లో భాగంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం (డీసీపియూ) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ప్రజావాణి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిగ్నేచర్ క్యాంపెయిన్, ఫోటో ఫన్ బూత్ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సిగ్నేచర్ క్యాంపెయిన్ లో పాల్గొని బాలల హక్కుల పరిరక్షణకు సంబం ధించిన సందేశంపై సంతకం చేశారు. అనంతరం ఫోటో ఫన్ బూత్‌ను ప్రారంభించి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలల హక్కులు, బాలల సంరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నివారణ, బాలలపై హింస, వేధింపుల నిరోధం వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాలల రక్షణలో ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. బాలల భద్రత, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, బాలల హక్కులకు భంగం కలగకుండా వారి రక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు.చిల్డ్రన్స్ డే వీక్ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యం లో బాలల సంక్షేమం, రక్షణ, హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, అధికారులు, సిబ్బంది, తదితరులు , పాల్గొన్నారు.

పెద్దపల్లి హెల్తీ రన్ -- 5కె లో యువత, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

-డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నవంబర్ 29న హెల్తీ రన్ నిర్వహణ

-యువత మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తును, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం.

-నినాదంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమం

-హెల్తీ రన్ -- 5కె పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

-కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)





డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నవంబర్ 29, 2026 (ఆదివారం) నిర్వహించనున్న పెద్దపల్లి హెల్తీ రన్ -- 5కె కార్యక్రమంలో యువత, విద్యార్థులు, జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తన ఛాంబర్‌లో పెద్దపల్లి హెల్తీ రన్ -- 5కె కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, యువత మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తును, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం. అనే నినాదంతో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పెద్దపల్లి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల పై కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ రన్ అండ్ వాక్ కార్యక్రమం ద్వారా డ్రగ్స్‌కు వ్యతిరేకంగా బలమైన సామాజిక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, రిజిస్ట్రేషన్ పూర్తిగా ఉచితమని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి



-బీజేపీ మండల అధ్యక్షుడు వేముల నవీన్ డిమాండ్

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 16.



కోటగిరి: మండలంలోని సుద్దులం తాండ, రాంపూర్, రాంపూర్ తాండ గ్రామాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు వేముల నవీన్ తెలిపారు. ఆయా గ్రామాల నుంచి కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలకు ప్రతిరోజూ రాకపోకలు సాగించేందుకు సరైన రవాణా సౌకర్యం లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ వెంటనే స్పందించి ఆయా గ్రామాల మీదుగా బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని,గ్రామంలోని వృద్ధులకు ఆసుపత్రి వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు వృద్ధులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వేముల నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో కోటగిరి రుద్రూర్ మండల అధ్యక్షులు వేముల నవీన్ ఆలపాటి హరికృష్ణ బిజెపి కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వినతిపత్రంసమర్పించిన ఓదెల బీజేపీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి నుండి జమ్మికుంట వరకు నూతన బస్సు సర్వీసు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఓదెల మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి నుండి జమ్మికుంట వరకు ప్రయాణించే ప్రజలు ప్రస్తుతం బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ ఆటోలు, ప్రైవేట్ వాహనాలపై ఆధారపడి అధిక ఛార్జీలు చెల్లిస్తూ, ప్రాణాలకు తెగించి ప్రయాణం చేయాల్సి వస్తుంది.పెద్దపల్లి పెద్దబొంకూర్ కొత్తపల్లి కొలనూర్ ఓదెల పోత్కపల్లి గుంపుల జమ్మికుంటవరకు బస్సు మంజూరు చేస్తే పై గ్రామాల ప్రజలతో పాటు, చుట్టుపక్కల అనేక గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని విద్యార్థులకు కాలేజీలకు వెళ్లడం రైతులకు మార్కెట్ కు వెళ్లడం సులభం అవుతుందని ఉద్యోగులకు సమయానికి విధులకు హాజరు కావడం సాధ్యం అవుతుందని నూతన బస్సును మంజూరు చేసి, ప్రజల కష్టాలను తీర్చగలరని జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించానని తెలిపారు ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి సర్పంచ్ పెద్దపల్లి మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) నవంబర్ 16

జయశంకర్ భూపాలపల్లి సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 85 అర్జీలు అందినట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చే అర్జీదారుల నమ్మకాన్ని నిలబెడుతూ, బాధితుల సమస్యలను పరిశీలించి వారంలోగా తగిన చర్యలు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేయడం జరిగిందని, అర్జీలపై తీసుకున్న చర్యలు మరియు పరిష్కార స్వభావాన్ని తప్పనిసరిగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పరిష్కారంలో నిర్లక్ష్యం వహించినా లేదా జాప్యం చేసినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, డీఆర్ఓ వసంత కుమారి, ఆర్డీవో హరి కృష్ణ, మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసం సందర్భంగా పంచారామ క్షేత్రాలు, అరుణాచలం యాత్రలకు ప్రత్యేక బస్సులు

-36 మందికి పైగా భక్తులు ఉంటే ఇంటి వద్దకే బస్సు సౌకర్యం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిది : (తెలంగాణ పత్రిక) నవంబర్, 16



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుంచి పంచారామ క్షేత్రాలు, అరుణాచలం యాత్రలతో పాటు అయ్యప్ప మాలధారణ చేసిన భక్తుల కోసం ప్రత్యేక బస్సులను నడిపించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పంచారామ క్షేత్రాలు, అరుణాచలం యాత్రలకు వెళ్లే భక్తులు 36 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది బృందంగా ఉంటే, వారి ఇంటి వద్దకే ప్రత్యేక బస్సును పంపించే సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు కోరుకున్న యాత్రా మార్గం, ప్రయాణ ప్రణాళికకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తుల ప్రయాణం సురక్షితంగా, సౌకర్యవంతంగా, సంతోషంగా సాగేందుకు అనుభవజ్ఞులైన డ్రైవర్లతో బస్సులను ప్రత్యేక అద్దె ప్రాతిపదికన నడిపించనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని భూపాలపల్లి పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు, బస్సుల బుకింగ్ కోసం

- డిపో మేనేజర్: 9959226707
- సీఐ, భూపాలపల్లి: 9866373825
- భూపాలపల్లి బస్టాండ్: 7382854256

నంబర్లను సంప్రదించాలని సూచించారు.

బీజేవైఎం తలకొండపల్లి మండల ఉపాధ్యక్షులుగా చంద్రధన గ్రామానికి చెందిన నిదురం నరేష్ యాదవ్ఏకగ్రీవంగా ఎన్నిక



కల్వకుర్తి నవంబర్ 16 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం చంద్రదాన గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకులు నిదురం నరేష్ యాదవ్ ను బిజెపి అధిష్టానం గుర్తించి తలకొండపల్లి మండలం బీజేవైఎం ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నరేష్ యాదవ్ మాట్లాడుతూ బిజెపి అధిష్టానం నన్ను గుర్తించి పదవి ఇవ్వడంతో సంతోషంగా ఉందని పార్టీకి ఎల్లవేళల రుణ పడి ఉంటానని అన్నారు అదేవిధంగా మాజీ బిసి కమిషన్ సభ్యులు ఆచారి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు చంద్రధన గ్రామ బిజెపి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

వెల్జాల్ లో ఆసరా, వికలాంగుల పెన్షన్ పత్రాల పంపిణీ



కల్వకుర్తి నవంబర్ 16 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలంప్రభుత్వం మంజూరు చేసిన ఆసరా, వికలాంగుల పెన్షన్ పత్రాలను వెల్జాల్ గ్రామంలో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులు ఐలూ ఊర్మిళ, వింజమూరు శ్రీను, ఆసిఫ్ లకు అందించిన గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ వెంకటేష్ ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ శివ, విజయలక్ష్మి, విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, కారోబార్లు వడ్ల రవి, చంద్రకళ, ఐల్ రంగయ్య, లక్ష్మీ దేవి, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష ప్రజా గొంతుగా నిలిచినా విలేఖరుల సేవలు అభినందనీయం

- మాజీ మంత్రి బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి.



రాయికల్ మండల నవంబర్ 16(తెలంగాణ పత్రిక):

రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లిజేఏసీ రి కార్యాలయంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పాత్రికేయులను కలిసి మాజీ మంత్రిబిఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మరియు మాజీ జెడ్పి చైర్మన్ దావా వసంత పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రజా సమస్యలు అద్దం పడుతు జనం సమస్యల నాదంగా విలేఖరులు చేస్తున్న సేవలు చాలా గొప్పవని అని ఆయన తెలిపారు.జర్నలిస్ట్ ల సమస్యలు తెలుసాని వారికి ఎప్పుడు బాసటగా నిలుస్తామని ప్రజల భాదను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధనాలుగా పనిచేస్తున్న విలేఖరులది సేవలు నిత్యా ప్రశంశనీయం అని మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రవిందర్, జిల్లా నాయకులు దావాసురేష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య ,కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్ ,యాచమనేని కిరణ్ రావు,సంయుక్త కార్యదర్శి తిరుమల శంకరయ్య ,సీనియర్ జర్నలిస్ట్ లు ఎండి ముజాఫర్ ,నాగిరెడ్డి రఘుపతి, ఏనుగంటి రవి ,గంగధారి సురేష్ ,వాసం లింబాద్రి,ఇమ్మడి విజయ్, మాలావత్ వెంకటేష్, ఎండి షాకీర్, తిగుళ్ల గోపీ ,గట్టుపల్లి నరేష్ , రెడ్డి ,కొండ కళ్యాణ్ ,ఇర్ఫాన్, బి ఆర్ ఎస్ అధ్యక్షులు బర్కం మల్లేశం, పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొరపల్లి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండలం మొరపల్లి గ్రామానికి చెందిన తురక సుజాత తురక రాణి మోహన్ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు చీరలను కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్ మాజీ సర్పంచ్ గంగారాం నాయకులు సదానందం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బాలల సమస్యల పరిష్కారానికి చర్యలు





-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

- ఐడీఓసీ లో ప్రత్యేక ప్రజావాణి నిర్వహణ

- బాలల నుంచి అర్జీల స్వీకరణ

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 16:

బాలల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.పిల్లల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (TGSCPCR) బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా సాధారణ ప్రజావాణితో పాటు బాలల ప్రత్యేక ప్రజావాణి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బోర్డుపై చిల్డ్రన్ యూ ఆర్ ద ఫ్యూచర్.ప్లై హై వీ ఆర్ విత్ యూ అనే సందేశాన్ని జిల్లా కలెక్టర్ రాసి సంతకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన బాలల నుంచి అర్జీలు స్వీకరించారు. దివ్యాంగులు పెన్షన్, అదనపు తరగతి గదులు, విద్యాలయంలో వసతులు, ఇందిరమ్మ ఇండ్లు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రవేశం కల్పించాలనే అంశాలపై దరఖాస్తులు ఇవ్వగా, వాటిని సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బాలలకు మెరుగైన భవిష్యత్తును అందించడంతో పాటు, వారి హక్కులను కాపాడి, సమస్యలకు పరిష్కారం చూపడమే బాలల ప్రజావాణి ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అంజయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, విద్యాధికారి విజయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టులను ఆదుకోవాలి పించను, సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

-ప్రజావాణిలో డిఆర్ఓ కు వినతి

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 16:

జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాలని పించను, సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరుతూ జర్నలిస్టులు సోమవారం ప్రజావాణిలో డిఆర్ఓ జయశ్రీ కి వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఆర్థిక భరోసా, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రత్యేక జర్నలిస్టుల పెన్షన్, సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని సీనియర్ జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన 'జర్నలిస్టుల కోసం జర్నలిస్టులు' ఉద్యమంలో భాగంగా జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా సోమవారం అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో కలెక్టర్, జిల్లా అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. అందులో భాగంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డిఆర్ ఓ జయశ్రీకి వినతి పత్రం ఇచ్చారు. జర్నలిస్టులకు గౌరవప్రదమైన జీవితం కల్పించేందుకు సమగ్ర పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. అర్హత కలిగిన పత్రికలు, మీడియా సంస్థలకు వచ్చే ప్రకటనల ఆదాయంలో పది శాతాన్ని జర్నలిస్టుల పెన్షన్, సంక్షేమ నిధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 3 శాతం మ్యాచింగ్ గ్రాంట్ అందించాలని ప్రతిపాదించారు.నిధి నిర్వహణలో పారదర్శకత కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతా ఏర్పాటు చేసి, పక్కాగా లెక్కలు నిర్వహించడంతో పాటు క్రమం తప్పకుండా ఆడిట్ చేపట్టాలని సూచించారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ వర్తించేలా సమగ్ర పెన్షన్ విధానాన్ని రూపొందించాలని కోరారు. పెన్షన్ అర్హతలు, చెల్లించాల్సిన మొత్తం, అమలు విధివిధానాలను ఖరారు చేసేందుకు సీనియర్ జర్నలిస్టులు, అనుభవజ్ఞులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరహా, పెద్ద పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల మధ్య ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఏ సంఘానికి చెందినవారనే అంశంతో సంబంధం లేకుండా అర్హత ఆధారంగా సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. ఈ ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్య మంత్రి, సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లి, జర్నలిస్టుల చిరకాల ఆకాంక్ష అయిన పెన్షన్, సంక్షేమ నిధి ఏర్పాటుకు కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రాపల్లి సంతోష్ కుమార్, దాసరి దేవేందర్, ఏదుల తిరుపతి, చింతకింది శ్యామ్ కుమార్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



నర్సాపురంలో ఘనంగా బొడ్రాయి పండుగ వేడుకలు

-గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన గ్రామ ప్రజలు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్16.

యాదాద్రి బోనగిరి జిల్లా వలిగొండ: మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి బొడ్రాయి (నాభిశిల) పండుగ వేడుకలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య యజ్ఞహోమం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. బైండ్ల కళాబృందం ఆధ్వర్యంలో సంప్రదాయ పూజా కార్యక్రమాలు చేఎట్టారు. గ్రామ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బొడ్రాయికి జలాభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావటి మంజుల ఉప్పలయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉం డాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపస ర్పంచ్ మట్టిపల్లి శ్రావణ్ కుమార్ యాదవ్, వార్డు సభ్యులు వేల్పుల కళమ్మ కొమురెల్లి, కావటి భాగ్యమ్మ ఐలయ్య, వేల్పుల వెంకటేశ్వర్లు యాదవ్, వేల్పుల మంగమ్మ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల యాద మల్లయ్య, కూరెళ్ల నందిని దేవేందర్, నరహరి, బుంగపట్ల నరహరి, నార్మెట్‌పల్లి ఆంజనేయులు, ఆల య కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మ హిళలు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రామగిరి మమతకు 2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు



జగిత్యాల, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని 2 వ వార్డుకు చెందిన రామగిరి మమత మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతుండగా స్థానిక కౌన్సిలర్ దయాల చంద్రకళ శంకర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మమతకు మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెదడు సంబంధిత చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,50,000 విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగిరి మమత కుటుంబ సభ్యులకు రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆకుల మల్లేశం నక్క హరీష్ ఆకుల తిరుపతి రాజన్న గౌడ్ తోట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల మార్కెట్ ను చల్గల్ కు తరలించి మద్దతు ధర కల్పించాలి

-బీట్ బజార్ మార్కెట్ ను సందర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి
- జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ దావా వసంత సురేష్
-ధాన్యం కొనుగోలు చేయడం లేదని మద్దతు ధర ఇవ్వక పోవడంపై రైతుల ఆగ్రహం
-రైతులతో కలసి నిజామాబాద్ జాతీయ రహదారిపై బైటాయింపు
-ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
-పంట కొనుగోలు చేయాలని సీఐ కాళ్ళు మొక్కిన మహిళా రైతు





జగిత్యాల నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ మార్కెట్ ను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా ప్రజా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడు వెళ్లబోసుకుంటు మార్కెట్కు తీసుకు వచ్చిన తర్వాత పంట ధర తగ్గిస్తున్నారని ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే అమ్ముకునేందుకు స్థలం చూపకపోతే ఎలా అని వడ్లు అమ్ముకోవడానికి ఎన్ని రోజులు ఇబ్బంది పడాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు కష్టపడితే నౌకరోళ్ళు బతుకు తున్నారని పంట చేతికి వచ్చేసరికి ధర తగ్గిస్తున్నారని ఎవుసం చేస్తే రైతుల కష్టం అధికారులకు తెలుస్తదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కోసం స్థలం కేటాయించడంతో స్థలం కొరత ఏర్పడిందని రైతులు ఇబ్బంది పడకుండ చర్యలు తీసుకోవాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా మార్కెట్ కు అప్రకటిత సెలవులు ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రేడర్ల చేతి లో నుండి రైతులకు స్వేచ్ఛ కల్పించాలని జై శ్రీరామ్ మినహా ఏ ధ్యానానికి 3000 పెట్టడం లేదని నీన్నటికీ ఈ రోజుకు ధర ఎందుకు తగ్గిందని ధాన్యం ట్రాక్టర్లు క్యూ కడితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని దీంతో రైతులు మార్కెట్ యార్డుకు వస్తున్నా రని రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకో వాల్సిన బాధ్యత అధికారులకు లేద అని ప్రశ్నించారు. జిల్లా యంత్రాంగం ఏం చేస్తుందని మిగిలిన వాళ్ళు చల్గల్ కు ఎందుకు వెళ్ళడం లేదని మార్కెట్ సెక్రెటరీని నిలదీశారు. రైతులు మాట్లాడు తుంటే సెక్రెటరీ ఇక్కడి నుండి వెళ్లిపోవడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రైతులతో కలిసి మార్కెట్ నుండి నడిచివెళ్లి బీఆర్ఎస్ నాయకులు నిజామాబాద్ జాతీయ రహదారి పై బైటాయించారు. సుమారు అరగంట పాటు రోడ్డుపై బైటాయించారు. ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ పంట కొనుగోలు చేయాలని మహిళా రైతు సీఐ కాళ్లు మొక్కారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని చల్గ ల్ కు మార్కెట్ తరలించాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల వ్యవసాయ మార్కెట్ లో మామిడి అధికముగా సాగు చేస్తున్న నేపథ్యంలో 2009 లో 25 ఎకరాలు కేటాయించి మార్కెట్ ఏర్పా టు చేశాను మున్సిపల్ ఇంటర్గ్రేటెడ్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్ కోసం రైతులు వ్యతిరేకించినా మార్కెట్ స్థలం కేటాయించడంతో స్థలం కొరత ఏర్పడిందని వేజ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభం చేసినట్టు శిలాఫ లకం పెట్టి కాంట్రాక్టర్ సిమెంట్ స్టీలు పెట్టుకోవ డానికి అప్పజెప్పారనీ విమర్శించారు. మొన్నటి వరకు క్వింటాల్ కి మూడు వేలు పలికిన ధర నేడు 2200 ధర ఎలా పలుకుతుందని నిలదీశారు. జగిత్యాల జి ల్లాలో ఇప్పటి వరకు క్వింటాల్ ధాన్యం కూడా సేకరిం చలేదని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని విన్నవించాం వేజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మించి మూడేళ్లు గడుస్తున్న సిమెంట్ బస్తాలు నిల్వ చేసుకోవడానికే నిర్మాణం చేశారా అభివృద్ధి కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే వేజ్ నాన్ వెజ్ మార్కెట్ ను వినియోగంలోకి తీసుకురావాల్సిన బాధ్యత లేదా అని నిలదీశారు. చలగల్ మార్కెట్ కు తరలిస్తే రైతులకు సౌలభ్యంగా ఉంటుందని మార్కెట్ పట్టణంలో నిలిఎ వేసి చల్గల్ లో ప్రారంభించాలని కోరారు. తక్షణ మే చల్గల్ మార్కెట్ కు పూర్తి స్థాయిలో తరలించాలని ట్రే డర్లు అక్కడే మద్దతు ధరలు కొనుగోలు చేసేలా ఆదే శాలు జారీ చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. చల్గల్ మార్కెట్ కు ధాన్యం తరలిస్తామని మార్కెట్ కార్యదర్శి వివరణ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

రోడ్డు ప్రమాదంలో చిక్కుకున్న బాధితుడికి అర్ధరాత్రి వేళ పోలీసుల తక్షణ సహాయం

-మొబైల్‌లో బ్యాలెన్స్ లేకున్నా 112కు సమాచారం
-వెంటనే స్పందించి బాధితుడిని రక్షించిన బ్లూకోట్ కానిస్టేబుల్ సంపత్
-కానిస్టేబుల్ సంపత్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):

ఆపదలో ఉన్న ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో చిక్కుకున్న బాధితుడికి అర్ధరాత్రి వేళ తక్షణమే స్పందించి ప్రాణాపాయం నుంచి రక్షించిన బుగ్గారం పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూకోట్ కానిస్టేబుల్ సంపత్‌ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళితే ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వేముల సాయికుమార్ మద్దునూర్ గ్రామం నుంచి తిమ్మాపూర్‌కు తన కారులో వెళు ్తండగా మద్దునూర్ గ్రామ శివారులో కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గోతిలో పడిపోయి ంది. ఈ ప్రమాదం అర్ధరాత్రి సమయంలో జరగ డంతో బాధితుడు సహాయం కోసం ఎవరిని సంప్రదిం చాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందించే ందుకు ప్రయత్నించిన బాధితుడి మొబైల్ ఫోన్‌లో తగినంత బ్యాలెన్స్ లేకపోవడంతో ఇబ్బంది ఎదురై ంది. అయినప్పటికీ అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం పొందేందుకు 112 కు కాల్ చేసి ప్రమాద సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న వెంటనే బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి విధుల్లో ఉన్న బ్లూకోట్ కానిస్టేబుల్ సంపత్ ఏమాత్రం ఆలస్యం చేయకుండ స్పందించి వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. గోతిలో పడిన కారులో ఉన్న బాధితుడు వేముల సాయికుమార్‌ను గుర్తించి అతనికి అవసరమైన తక్షణ సహాయం అందించి సురక్షితంగా రక్షించారు. అర్ధరాత్రి సమయం నిర్మానుష్య ప్రాంతం అయినప్పటికీ విధి నిర్వహణలో అప్రమత్తతతో వ్యవహరించి బాధితుడికి అండగా నిలిచారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పందిస్తూ ఆపదలో ఉన్న వారికి సకాలంలో సహాయం అందించడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని అత్యవసర సమయంలో ఒక్క నిమిషం ఆలస్యం చేయకుండా బాధితుల ప్రాణాలకు ముప్పుగా మారే అవకాశం ఉంటుందని అలాంటి సందర్భాల్లో పోలీసుల తక్షణ స్పందన ఎంతో కీలకమని తెలిపారు. బాధితుడి నుంచి సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మానవతా దృక్పథంతో విధులు నిర్వర్తించిన కానిస్టేబుల్ సంపత్‌ను ఎస్పీ అభినందించారు. రోడ్డు ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండ వెంటనే డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మొబైల్‌లో సాధారణ కాలింగ్ బ్యాలెన్స్ లేకున్నా అత్యవసర సహాయం కోసం 112 సేవలను వినియోగించుకోవచ్చని ప్రమాద సమయంలో బాధితులకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.

అసైన్డ్ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నారు

-ప్రజావాణిలో ఫిర్యాదు.. న్యాయం చేయాలని బాధితుడి విజ్ఞప్తి

పాపన్నపేట,నవంబర్ 16: (తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో తమ కుటుంబానికి వారసత్వంగా సంక్రమించిన అసైన్డ్ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని అర్కేల గ్రామానికి చెందిన కమ్మరి సాయిరాములు ఆరోపించారు.ఈ విషయంపై సోమవారం రోజు మెదక్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసి,తమకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు. సాయిరాములు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 439/16/1లో ఒక ఎకరం విస్తీర్ణం కలిగిన అసైన్డ్ భూమి తమ కుటుంబానికి చెందినదన్నారు.ఈభూమి తన తండ్రి రామయ్య నుంచి తనకు వారసత్వంగా సంక్రమించిందని,ఇందుకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్ నంబర్ 8120210425 కూడా తన వద్ద ఉందని పేర్కొన్నారు.తన కుమార్తె వివాహం కోసం మెదక్ పట్టణానికి చెందిన తిరుమల శేషాద్రి చారికి మూడు ఎకరాల భూమిని విక్రయించగా,మిగిలిన ఒక ఎకరం అసైన్డ్ భూమిని రాజకీయ అండతో కొందరు వ్యక్తులు స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు.సుమారు ఎనిమిదేళ్ల క్రితం రాత్రి 8 గంటల సమయంలో తమ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి,బెదిరింపుల మధ్య కుటుంబ సభ్యులందరి నుంచి సంతకాలు తీసుకున్నారని తెలిపారు.అనంతరం తిరుమల శేషాద్రి చారి ఆ భూమిని ఆక్రమించి చుట్టూ కంచె ఏర్పాటు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తాము నిరుపేద కుటుంబానికి చెందిన వారమని,తమకు న్యాయం చేసి తమ భూమిని తిరిగి ఇప్పించాలని సాయిరాములు కోరారు. ఈవ్యవహారంపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి భూమి రికార్డులను పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై



చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తమ కుటుంబానికి న్యాయం చేసి భూమిని తిరిగి అప్పగించాలని ప్రజావాణి ద్వారా అధికారులను కోరారు.

ప్రజావాణి కి పోరు.. కార్యాలయాలకు రారు

-సమయం 11 దాటిన సార్లు రారు!
-ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం.. ఉద్యోగులకు వరం
-కార్యాలయాల్లో గాడి తప్పిన సమయపాలన
-ప్రజావాణికి సైతం గైర్హాజరు



పాపన్నపేట, నవంబర్ 16: (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ కార్యాలయానికి ఒకరిద్దరు ఉద్యోగులు ఆలస్యంగా వచ్చారంటే అవేవో కారణాలు చెబుతుంటారు. ఏకంగా వివిధ శాఖల అధికారులు, దిగువ స్థాయి ఉద్యోగులందరూ ఉదయం 11 గంటలు దాటిన కార్యాలయానికి రాకపోతే.. తమ పరిస్థితి ఏంటని వివిధ పనులపై కార్యాలయాలకు ఇచ్చే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సిబ్బంది వివిధ సమయాల్లో రావడంతో ఇబ్బందుల పాలవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాపన్నపేట ఎంపీడీఓ కార్యాలయం లో సమయం 11 అవుతున్న కార్యాలయానికి సిబ్బంది రాకపోవడం గమనార్హం.

-ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపల కారణం..

అధికారులు, హిందీ స్థాయి సిబ్బంది సమయపాలన పాటించకపోవడమనేది ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారులు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని, అధికారులు సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

-ప్రజావాణికి గైర్హాజరు.. 11:30 వరకు తాపీగా చేరుకున్న అధికారులు

ప్రతి సోమవారం మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సైతం అధికారులు గైర్హాజరవుతున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలు శాఖల అధికారులు హాజరు కాలేదు. వచ్చిన అధికారులు సైతం ఒక్కొక్కరుగా 11:30 వరకు తాపీగా చేరుకున్నారు.

ఇషా ఇంటీరియర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఇషా ఇంటీరియర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు శివకృష్ణను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ప్రారంభించిన ఇషా ఇంటీరియర్ వ్యాపార సంస్థ మంచి పేరు సంపాదించుకోవాలని వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు సెంటర్లలో రిబ్బన్ కట్ చేస్తే చాలా

-వడ్లను కొనుగోలు చేయడం ఉందా - డిమాండ్ చేస్తున్న రైతులు



ఎలిగేడు, నవంబర్16, (తెలంగాణ పత్రిక):-



ముప్పిరితోట గ్రామంలో వడ్ల కొనుగోలు సెంటర్లలో రిబ్బన్ కట్ చేస్తే చాలా, వడ్లను కొనుగోలు చేసేది ఉందా అని డిమాండ్ చేస్తున్న రైతులు. పొలాలను కోసి 15 నుండి 20 రోజులు కావస్తున్న వడ్ల కొనుగోలు సెంటర్ నుండి గింజ అంటే గింజ కూడా కొనుగోలు చేయలేదని రైతులు వాపోతున్నారు. పొలాలు కోసి ఇన్ని రోజులు అవుతున్న వడ్ల కొనుగోలు సెంటర్లలో తూకం ప్రారంభించకపోయేసరికి, సెంటర్లలో పోసిన వడ్లను తిరిగి జెసిబిల ద్వారా ట్రాక్టర్లలో కుమ్మరించుకొని రైతులు తక్కువ రేటుకే దళారులకు, రైస్ మిల్లర్స్ కు కేవలం క్వింటలకు రూ. 2600/- రూపాయలకే అమ్ముకోవాల్సి వస్తుందని ఇప్పటికైనా ప్రారంభించిన కొనుగోలు సెంటర్లకు రైస్ మిల్లులు అలాట్ చేసి వడ్ల తూకమును ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

కలెక్టరేట్‌లో పిల్లల 'ప్రజావాణి' పిల్లల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు



జగిత్యాల, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం జగిత్యాల కలెక్టరేట్‌లోని ప్రజావాణి ప్రాంగణంలో పిల్లల కోసం ప్రత్యేకంగా పిల్లల కోసం "ప్రజావాణి" హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ హెల్ప్ డెస్క్ నిర్వహించబడిందని అన్నారు. పిల్లల హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు బాల్య వివాహ నిరోధక చట్టం – 2006 మరియు పొక్సో చట్టం – 2012 పై కూడా ఈ సందర్భంగా అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ – 1098 కు కాల్ చేయాలని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ జిల్లా విద్య వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి సుజాత సురేష్ జాన్సన్ రాకేష్ మరియు కార్మిక శాఖ బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

తానూర్ లో అఖండ హరినామ సప్తహ ప్రారంభం

-వైభవంగా కార్తీక మాస వార్షికోత్సవాలు



తానూర్:16నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని విఠలేశ్వరుని స్వామి ఆలయంలో108వ కార్తిక మాస ఆలయ వార్షికోత్సవాలు సందర్భంగా అఖండ హరినామ సప్తహ వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రముఖ కీర్తనకారులు ఆధ్వర్యంలో 7రోజులు పాటు కీర్తన కారులచే ఉదయం జ్ఞానేశ్వర పారాయణం, మధ్యాహ్నం గత భజన, రాత్రి కీర్తనలు నిర్వహిస్తారు గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖండ హరినామ సప్తహ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉదయం సాయంత్రం వేళల్లో మహిళలు కాకడ హారతులతో పూజలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల్లో మండల కేంద్రంతో పాటు మహారాష్ట్రలోని గ్రామాల వార్కారి భక్తులు పాల్గొంటారు. గ్రామంలో అఖండ హరినామ సప్తహతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరులు తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన గుజ్జుల మహేష్

కల్వకుర్తి నవంబర్ 16 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండల మాజీ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు గుజ్జుల మహేష్ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరులు తిరుపతి రెడ్డి నీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన చేయూత పెన్షన్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి ,నవంబర్ 16 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



నిరుపేదల జీవితాల్లో భరోసా నింపుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే తన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాజీ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కాసుల విజయ బాలరాజు వైస్ చైర్మన్ రేష్మా బేగం ఎజాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, ఎమ్మార్వో రాజా నరేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఖాలేఖ్, నార్ల రవీందర్, నార్ల సురేష్, యండి. దావూద్, నర్సన్న, మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల గిరిజనుల సంక్షేమం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత దేవాలయ నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గిరిజనుల



ఆచార వ్యవహారాలు సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని పేర్కొన్నారు. గిరిజన సమాజం అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. శ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ సమాజానికి అందించిన సేవలు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో ఐక్యత సోదరభావం సేవాభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. దేవాలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక విలువలు మన సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అడువాల జ్యోతి లక్ష్మణ్ స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిజన సంఘాల ప్రతినిధులు బంజారా సమాజ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ఐడీఓసీలో 153 దరఖాస్తుల రాక

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 16:

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కాగా ఐడీఓసీలో ప్రజావాణికి మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో



02 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

మండలాల్లో స్వీకరణ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు..

ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో



పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఐడీఓసీ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి ఆలయ ద్వార స్థాపన మహోత్సవం

-వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా కార్యక్రమం.. ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల

ఆత్మకూరు, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి దేవాలయ ద్వార స్థాపన మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల శివనామస్మరణల మధ్య మహోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు సంతోష్ శర్మ, ఉపనూతల బ్రహ్మచారి, వడ్డెవరం వేణు, వైభవ్, పొనుగోటి చరణ్ తదితరుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వయంభువుగా వెలసిన శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి ఆలయ ద్వార స్థాపన మహోత్సవానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి, పరకాల బీజేపీ నియోజకవర్గ



నాయకులు డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు తదితర ప్రముఖులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సమాజంలో భక్తిభావం, ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఆలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు గ్రామాల్లో ఐక్యత, సామాజిక సమైక్యత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తడక నీరజ, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెన్నపురెడ్డి రాజిరెడ్డి, వైస్ చైర్మన్ పిట్టల ప్రభాకర్, మాజీ సొసైటీ చైర్మన్ కడారి రఘునాథరావు, మాజీ ఎంపీటీసీ మనగాని శంకర్,



మాజీ సర్పంచ్ సంగీత మహేందర్, సొసైటీ డైరెక్టర్ పొనుగోటి శ్రీనివాస్, ఎండోమెంట్ డీఈఈ చిమ్మని రమేష్, ఆలయ కమిటీ సభ్యులు తాటిపర్తి మోహన్ రావు, దగ్గు సుమ్మారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కక్కెర్ల రాజు, జిల్లా కమిటీ సభ్యుడు పొనుగోటి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నీలం రాజు తదితరులతో పాటు ఆత్మకూరు, నీరుకుల్ల, పెంచికల్‌పేట, కేశవాపురం తదితర గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి ఏర్పాటు చేయాలి

-గ్రామాలు, మున్సిపల్ వార్డులో ప్రత్యేక కేంద్రాలు సిద్ధం చేయాలి

-18 నుంచి 59 ఏళ్ల వారు అర్హులు

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఐకేజేబీపీ పై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించిన

-జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 16:

ఈ నెల 19వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ గారి ఆదేశించారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఐకేజేబీపీ అమలులో భాగంగా జిల్లాలోని ఆర్డీవోలు, డీఆర్డీఓ, సీపీఓ, డీపీఓ, డీసీఎస్ఓ, మం డల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలతో టెలీ



కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొత్తం 1,92,000 కుటుంబాలు ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 19వ తేదీ నుంచి మొదలు పెట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో కార్యక్రమానికి సంబంధించి పూర్తి వివరాలు అధికారులు అందజేస్తారని

వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి చెంది రేషన్ కార్డు ఉన్నవారు.. లేనివారు సైతం అర్హులని స్పష్టం చేశారు. 18 నుంచి 59 ఏళ్ల వారు బీమాకు అర్హులని వెల్లడించారు. బీమా పొందే వారు నామినీలుగా ఎందరినైనా ఎంచుకోవచ్చని, బీమా పరిహారం వివరాలు దరఖాస్తులో స్పష్టంగా తెలియజేసి సంతకం చేయాలని సూచించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.ఐదు లక్షల విలువైన బీమా వర్తిస్తుందని వెల్లడించారు. అధికారులు ఆయా గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక శిబిరాల వద్ద హెల్ప్ డెస్క్ లు, టెంట్లు, కుర్చీలు, తాగునీటి సదుపాయం కావాల్సిన సిబ్బంది, యంత్రాలు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వీర భద్రయ్య, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 29 ఫిర్యాదులు స్వీకరణ
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 16:





ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 29 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

జైన శ్రీనివాస్‌కు జాతీయస్థాయి పురస్కారం

-అందించిన సామాజిక సేవలకు ఎంపిక చేసిన ప్రగతి ఫౌండేషన్
-రవీంద్రభారతిలో ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరాజు చేతుల మీదుగా అవార్డు ప్రదానం

సంగునూరు, నవంబరు16(తెలంగాణ పత్రిక):





సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు సమాచార హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు సమాచార పరిరక్షణ కోసం చేస్తున్న సేవలకు గుర్తింపుగా సిద్దిపేట జిల్లా సంగునూరు మండలం నాగరాజుపల్లికి చెందిన జైన శ్రీనివాస్ జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం శ్రీ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పురస్కార ప్రదానోత్సవంలో ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేశారు. దీపావళి పండుగ, జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న పలువురికి పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జైన శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తించిన శ్రీ ప్రగతి ఫౌండేషన్ నిర్వాహకులు ఆయనకు జాతీయ ఉత్తమ సామాజిక సేవా విభాగంలో 'ప్రైడ్ ఆఫ్ భారతరత్న పురస్కారం -- 2026'ను ప్రకటించి ఘనంగా సత్కరించారు. శ్రీ ప్రగతి ఫౌండేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు, చైర్మన్ డాక్టర్ వి.ఆర్. శ్రీనివాసరాజు చేతుల మీదుగా జైన శ్రీనివాస్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచార హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించడం, సామాన్యులకు చట్టాలపై అవగాహన కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి సమాచారాన్ని సాధనంగా మలచడం వంటి అంశాల్లో ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నిర్వాహకులు గుర్తించారు. సమాచార హక్కు రాష్ట్ర కార్యదర్శిగా, సమాచార పరిరక్షణ కమిటీ సభ్యుడిగా జైన శ్రీనివాస్ ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా తన సేవలను కొనసాగిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సమాచారం, ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, ప్రజల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నారు. సామాన్య ప్రజలు తమ హక్కులను తెలుసుకుని, వాటిని సద్వినియోగం చేసుకునేలా చైతన్యపరచడం సామాజిక బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్నారు. సామాజిక సేవ అంటే కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించడం, సమస్యల పరిష్కారానికి మార్గం చూపడం, సమాజంలో బాధ్యతాయుతమైన పౌర చైతన్యాన్ని పెంపొందించడం కూడా ముఖ్యమని జైన శ్రీనివాస్ తన సేవల ద్వారా చాటుతున్నారు. గుర్తింపు, ప్రతిఫలం ఆశించకుండా ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే వ్యక్తులకు ఇలాంటి పురస్కారాలు మరింత బాధ్యతను, ఉత్సాహాన్ని కలిగిస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒక గ్రామీణ ప్రాంతానికి చెందిన వ్యక్తి తన నిరంతర కృషి, సేవా దృక్పథంతో జాతీయస్థాయి వేదికపై పురస్కారం అందుకోవడం నాగరాజుపల్లి గ్రామానికి, నంగునూరు మండలానికి గర్వకారణంగా నిలిచింది. వ్యక్తిగత అభివృద్ధితోపాటు సమాజ అభివృద్ధికి కూడా తన వంతు కృషి చేయాలనే తపన ఉన్నవారికి జైన శ్రీనివాస్ ప్రస్థానం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజా హక్కుల పరిరక్షణ, సమాచారంపై అవగాహన, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని జైన శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయనకు జాతీయస్థాయి పురస్కారం లభించడంపై గ్రామస్థులు, మండల ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో మూడు ఇండ్లు దగ్ధం



-కాలి బూడిదైన రూ.50వేలు, నిత్యవసర వస్తువులు

ముధోల్: 16నవంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లోని కోలి గల్లీలో షాక్ సర్క్యూట్ తో మూడు ఇళ్లలో అగ్ని ప్రమాదం సంభవించి బాధిత కుటుంబాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. సోమవారం ఉదయం కందోల్ల గంగవ్వ, కందోల్ల అనిత, జింకొల్ల పండరీకి చెందిన ఇళ్లలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ అగ్ని ప్రమాదంలో గంగవ్వ ఇంట్లో ఉన్న సుమారు రూ.50వేల నగదు తో పాటు నిత్యవసర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. దీంతో పాటు జింకోల్ల ఎర్రన్న కు చెందిన 10 శనగ బస్తాలు,మందు సంచులు, అదేవిధంగా పండరి ఇల్లు పై కప్పు భాగాలు ఇతర వస్తువులు అగ్నికి ఆహుతయ్యా యి. వెంటనే ప్రమాదాన్ని గమనించి న స్థానికులు పోలీసులకు సమాచా రం అందజేయ డంతో ఎస్సై బిట్ల పెర్సిన్, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు అదుపులోకి తీసుకు వచ్చారు. ఆర్ఐ నారాయణ పటేల్, జీపివో నర్సయ్య కౌసర్ ఖాన్ సంఘ టన స్థలానికి చేరుకొని అగ్నిప్రమా దంలో జరిగిన నష్టాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. నష్ట వివరా లను ఉన్నతాధికారులకు నివేదిస్తా మని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, బాధితులు కోరుతున్నారు

వీవో భవన నిర్మాణానికి భూమి పూజ

ముధోల్: 16నవంబర్(తెలంగాణ పత్రిక)



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో వీవోభవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ శ్రావణి గంగ శేఖర్ చేతుల మీదుగా సోమవారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ మహిళా సంఘాల బలోపేతానికి, కార్యకలాపాలకు, సమావేశాలకు అనువుగా ఉండేందుకు వీవో భవన నిర్మాణ పనులను చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వసంత దావు, వార్డు సభ్యులు లంబాడి సాయినా థ్, సురేష్ గౌడ్, గుజకర్ గౌతమ్, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఐకేపీ ఎంపీఎం గురుచరణ్, సీసీ జ్యోతి, అధ్యక్షురాలు సవిత, గుజేక ర్ రాజు,గ్రామ పెద్దలు మాచర్ల సా యిలు, ఓరగంటి పోశెట్టి, సింగిటి హనుమాన్లు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వితంతు పింఛన్ మంజూరు పత్రాన్ని అందజేసిన నాయకులు



కల్వకుర్తి నవంబర్ 16 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలంప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన వితంతు పింఛన్ పత్రాన్ని అర్హురాలైన ఐల్ రేణుకకు స్థానిక నాయకులు అందజేశారు. డిప్యూటీ సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యులు ముజిబూర్ రెహమాన్ చేతుల మీదుగా లబ్ధిదారురాలికి ఈ పత్రాన్ని అందించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఎల్లప్పుడూ కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండీ సుభాన్, శేఖర్ యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ జోన్‌లో యూసీడీ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం



రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 16 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన యూసీడీ (ఖజణ) కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.. సమావేశానికి యూసీడీ అడిషనల్ కమిషనర్ అనితా గ్రేస్ , జాయింట్ కమిషనర్ శ్రీమతి రాధా, ప్రాజెక్ట్ ఆఫీసర్ మమతాబాయి పాల్గొన్నారు .ఈ సందర్భంగా జోన్ పరిధిలో అమలవుతున్న వివిధ యూసీడీ కార్యక్రమాలపై సీఓలు, పీఓలు, ఆర్పీలతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో చర్చించిన అంశాలు ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ఏర్పాటు: స్వయం సహాయక సంఘాల ఏర్పాటు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ప్రతి ఆర్పీ నెలాఖరులోగా కనీసం 10 కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాంక్ లింకేజ్: బ్యాంక్ లింకేజ్ లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి ఒక్కరూ నెలాఖరులోగా కనీసం రూ.50 లక్షల చొప్పున బ్యాంక్ లింకేజ్ రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలని సూచించారు. సందర్భంగా యూసీడీ కార్యక్రమాలన్నింటినీ నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం సమయానికి పూర్తి చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన మహిళలకు చేరేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

ప్రజావాణిలో ప్రజల నుంచి 106 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి, నవంబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 106 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, డిఆర్ఓ పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

కామారెడ్డిలోపిల్లల ప్రజావాణికి విశేష స్పందన

-148 ఫిర్యాదులు స్వీకరణ



కామారెడ్డి, నవంబర్ 16 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, జిల్లా మహిళా , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి ద్వారా నిర్వహించిన పిల్లల ప్రజావాణి కార్యక్రమానికి పిల్లల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 148 ఫిర్యాదులు, వినతులు స్వీకరించడం జరిగింది. బాలలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పిల్లలు తమ ఫిర్యాదులను అందజేశారు . స్వీకరించిన 148 ఫిర్యాదులను సంబంధిత అంశాల వారీగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, బాలలకు సంబంధించిన సమస్యలను ఎవరైనా నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు.బాలల రక్షణ, సంక్షేమం , హక్కుల పరిరక్షణ కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని, బాలల సమస్యల పరిష్కారంలో ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత శాఖల అధికారులు భాగస్వాములు కావాలని కోరారు.

TGSRTC ప్రయాణికులకు శుభవార్త మీరు టికెట్లపై ఆకర్షణీయమైన ప్రయోజనాలు

-తొర్రూరు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి -- డిపో మేనేజర్



పాలకుర్తి తొరూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) ప్రయాణికుల సౌకర్యార్థం మంత్లీ సీజన్ టికెట్ (MST) విధానంలో పలు ఆకర్షణీయమైన మార్పులు, రాయితీలు మరియు అదనపు ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా తొర్రూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఒ+హా=ఇజ తొర్రూరు డిపో మేనేజర్ ఒక శుభవార్తను తెలియజేశారు. మీరు టికెట్ల ద్వారా ప్రయాణికులు తక్కువ ఖర్చుతో సౌకర్యవంతంగా ప్రయాణించేలా సంస్థ అనేక వెసులుబాట్లు కల్పించిందని తెలిపారు.

MST టికెట్ ద్వారా లభించే ముఖ్యమైన ప్రయోజనాలు:

పరిమితి లేకుండా ఎంత దూరమైనా మీరు టికెట్ పొందే అవకాశం కల్పించబడింది. టోల్ చార్జీల పరిమితిని 25 రోజుల నుంచి 20 రోజులకు తగ్గించడం జరిగింది. ప్రస్తుతం డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే వారు కూడా మీరు టికెట్లు పొందవచ్చు. MST టికెట్ కలిగిన ప్రయాణికులు ఆదివారం రోజున హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ మరియు కరీంనగర్ నగరాల్లో పుష్పక్ ఎయిర్‌పోర్ట్ బస్సులు మినహా అన్ని సిటీ బస్సుల్లో ప్రయాణించవచ్చు. పల్లెవెలుగు మీరు కలిగిన వారు అదనంగా రూ.20 చెల్లించి ఎక్స్‌ప్రెస్ / ఇ-ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించవచ్చు. అదేవిధంగా ఎక్స్‌ప్రెస్ మీరు కలిగిన వారు రూ.20 చెల్లించి డీలక్స్ / ఇ-డీలక్స్ బస్సుల్లో ప్రయాణించవచ్చు. మీరు టికెట్ కలిగిన వారు తమ మీరు రూట్ కాకుండా ఇతర రూట్లలో సూపర్ లగ్జరీ మరియు ఆపై స్థాయి బస్సు సర్వీసుల్లో 10 శాతం రాయితీతో ప్రయాణించవచ్చు. రెండు నెలల కాలపరిమితి గల మీరు తీసుకున్నవారికి అదనంగా 5 రోజుల ప్రయాణ సౌకర్యం కల్పించబడుతుంది. మూడు నెలల కాలపరిమితి గల తీసుకున్న వారికి అదనంగా 10 రోజుల ప్రయాణ సౌకర్యం కల్పించబడుతుంది. మహిళా ప్రయాణికులు కేవలం 15 రోజుల చార్జీలు చెల్లించి ఒక నెల కాలపరిమితి గల మీరు టికెట్ పొందవచ్చు. ఈ సదుపాయాల ద్వారా ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు మరియు మహిళలకు ఎంతో ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని డిపో మేనేజర్ తెలిపారు. కావున తొర్రూరు పట్టణ ప్రజలు, పరిసర గ్రామాల ప్రయాణికులు ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఒ+హా=ఇజ అందిస్తున్న మీరు సీజన్ టికెట్లను వినియోగించుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) తొర్రూరు డిపో.

2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు చేయాలి

-సీపీఎస్ రద్దు చేసి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి

-హామీ అమలు కాకుంటే అందోళనలు ఉధృతం

-తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం హెచ్చరిక

నంగునూరు, నవంబరు 16(తెలంగాణ పత్రిక):

ఎన్నికల సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు 2003 డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) వెంటనే అమలు చేయాలని కోరారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం ఇకనైనా పరిష్కరించాలన్నారు. సమస్యలను పరిష్కరించడం ద్వారా , ఉపాధ్యాయ, ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు. నంగునూరులో నిర్వహించిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత పెన్షన్ విధానం అమలులో ఉన్న సమయంలో డీఎస్సీ-2003 నోటిఫికేషన్ విడుదలైందని గుర్తు చేశారు. వివిధ కారణాలతో నియామక ప్రక్రియ ఆలస్యం కావడంతో, ఆ డీఎస్సీ ద్వారా ఎంపికై విధుల్లో చేరిన ఉపాధ్యాయులు సీపీఎస్ పరిధిలోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నియామక ప్రక్రియలో జరిగిన జాప్యానికి ఉపాధ్యాయులు బాధ్యులు కాదన్నారు. జరిగిన జాప్యం వల్ల ఏర్పడిన ప్రభావాన్ని ఉపాధ్యాయులు జీవితాంతం భరించాల్సి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.



ఎన్నికల హామీ అమలులో జాప్యం ఎందుకు?

ఎన్నికల సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు సీపీఎస్‌ను రద్దు చేస్తామని ప్రస్తుత ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చిందని నర్సిరెడ్డి గుర్తుచేశారు. ప్రజలకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే నిబద్ధతతో అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా సీపీఎస్ రద్దు అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం ఉపాధ్యాయుల్లో నిరాశ, ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. పాత పెన్షన్ విధానం అనేది ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితానికి ఆర్థిక భద్రత కల్పించే కీలకమైన అంశమని వివరించారు. ఎన్నో ఏళ్లపాటు విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి సేవలందించే ఉపాధ్యాయులకు పదవీ విరమణ తర్వాత గౌరవప్రదమైన జీవనం సాగించేలా పెన్షన్ భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల విషయంలో జరిగిన జాప్యాన్ని పరిగణనలోకి తీసుకొని మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఉద్యమ కార్యాచరణకు సిద్ధం

ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేసేలా తక్షణ చర్యలు చేపట్టాలని నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖలతో చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. సీపీఎస్ రద్దుపై ప్రభుత్వం ఇకనైనా స్పందించకపోతే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించి, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ అమలయ్యే వరకు తమ ప్రయత్నాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తపస్ సంగునూరు మండల శాఖ అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రకాంత్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలనే డిమాండ్‌కు మద్దతు తెలిపారు.

నైన్ పాక గ్రామంలో టిఆర్పి గద్దె జెండా ఆవిష్కరణ

-పార్టీలో పలువురి చేరిక..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) నవంబర్, 16

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) గద్దె జెండాను ఆవిష్కరణ, పార్టీలో చేరిన పలువురు నాయకులకు జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల రాజ్యాధికారం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏర్పడిందని, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న పోరాటానికి ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. మల్లన్న ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసి, పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ.. నైన్ పాక గ్రామంలో గ్రామ కమిటీ నాయకులు పార్టీ గద్దె ఏర్పాటు చేసి, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని కోరారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఆత్మగౌరవం, రాజ్యాధికారం కోసం ఏర్పడిన పార్టీ అని, పేదలకు ఉచిత కార్పొరేట్ స్థాయి విద్య, మెరుగైన వైద్యం, సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. గత 80 ఏళ్లుగా ఆధిపత్య రాజకీయాల కారణంగా బడుగు, బలహీన వర్గాలు రాజ్యాధికారానికి, ఆత్మగౌరవానికి, అభివృద్ధికి దూరమయ్యాయని విమర్శించారు. తెలంగాణలో బీసీ రాజ్యాధికారం సాధించాలంటే తీన్మార్ మల్లన్న నాయకత్వం అవసరమని, ఆయన ముఖ్యమంత్రి అయితేనే పేదలు, బడుగు, బలహీన వర్గాలకు నిజమైన న్యాయం జరుగుతుందని రవి పటేల్ అన్నారు. పార్టీలో చేరిన నాయకులందరూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి, క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు మహబూబ్ అలీ, చిట్యాల మండల నాయకులు పుట్ట మొగిలి, ముదాస్తు రమేష్, గాజుల రమేష్, ఆకునూరి వంశీకృష్ణ, భాషవేణి రవీందర్, రాయారాకుల రవి, రేపాల కిరణ్, గాజుల తిరుపతి, గాజుల శ్రీకాంత్, మహమ్మద్ రంజాన్, డాక్టర్ రామరాజు, గాజుల సురేష్, దుద్దేటి శ్రీను తదితరులు, జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



అర్హులకు చేయూత పెన్షన్ మంజూరు







-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-తంగళ్లపల్లి మండలంలోని లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 16:

అర్హులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.తంగళ్లపల్లి మండలంలోని లబ్ధిదారులకు పెన్షన్ అర్హత మంజూరు పత్రాలను తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో సోమవారం పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.పెన్షన్ కోసం ఇప్పటికే దరఖాస్తుదారులు స్వీకరించామని తెలిపారు. అర్హుల ఎంపిక కోసం అధికారులతో విచారణ చేయించామని పేర్కొన్నారు. ఆగస్టు 01 వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని, ఆయా దరఖాస్తులను అధికారులు విచారణ చేయించామని తెలిపారు. ఈ నెల 18 వ తేదీ వరకు మంజూరు పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. 19వ తేదీన తర్వాత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. పెన్షన్ తీసుకునే వారిలో పని చేసేంత ఆరోగ్యంగా ఉన్న వారు ఏదైనా ఆదాయం వచ్చే పనులు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా మొత్తం 8,209, తంగళ్లపల్లి మండలంలో 802 నూతన పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ చేశామని వెల్లడించారు.రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు త్వరలో ఇస్తామని, డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.ఐదు లక్షల విలువైన బీమా వర్తిస్తుందని, అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలు ఇవ్వాలని, ఒక నెల రోజుల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వీర భద్రయ్య, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బొజ్జ యాదయ్య సామాజిక సేవకు తగిన గుర్తింపు







-ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ నుంచి 'డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్' పురస్కారం

నంగునూరు, నవంబరు 16(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గణపురం గ్రామానికి చెందిన బొజ్జ యాదయ్యకు జర్మనీలోని ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ సర్టిఫికెట్ ప్రదానం చేసింది. సామాజిక సేవా రంగంలో ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ 'డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్' (హానరిస్ కాసా) గౌరవ పట్టాతో సత్కరించడం విశేషం. ఆదివారం రవీంద్ర భారతిలో దీపావళి పండుగ, జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న పలువురికి అవార్డులను ప్రదానం చేశారు. ఇదే కార్యక్రమంలో బొజ్జ యాదగిరికి డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ పట్టా అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, శ్రీ ప్రగతి ఫౌండేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు, చైర్మన్ డాక్టర్ వి.ఆర్. శ్రీనివాసరాజులు పాల్గొని బొజ్జ యాదగిరిని సన్మానించారు. సామాజిక సేవను బాధ్యతగా స్వీకరించి, దళిత బహుజనుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న బొజ్జ యాదయ్యకు ఈ గౌరవం దక్కడం ఆయన సేవా ప్రయాణంలో మరో మైలురాయిగా నిలిచింది. జర్మనీలోని స్టుట్‌గార్ట్ కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ తరఫున ఈ గౌరవ పట్టాను ప్రదానం చేసినట్లు ధ్రువ పత్రంలో పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ మూల్యాంకన మండలి, అధ్యాపకుల సిఫార్సుల మేరకు ఈ గౌరవ డిగ్రీని అందించినట్లు సర్టిఫికెట్‌లో వివరించారు. ప్రత్యేక రిజిస్ట్రేషన్ నంబరుతో ఆయన పేరుపై ధ్రువ పత్రాన్ని జారీ చేశారు. ప్రపంచ శాంతి స్థాపన అనే కీలక అంశంపై 2026 సెప్టెంబర్ 19న పుదుచ్చేరిలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమం, సెమినార్‌లో బొజ్జ యాదయ్య పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. ఐపీయూ అచీవర్స్ ఫోరం, జర్మనీకి చెందిన గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ప్రపంచ శాంతి, సామాజిక సామరస్యం, మానవతా విలువల పరిరక్షణ వంటి అంశాలపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆయనకు మరో విశిష్ట గుర్తింపుగా నిలిచింది. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసినందుకు ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ పేరుతో ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. గణపురం గ్రామానికి చెందిన బొజ్జ యాదయ్య దళిత జన సమితినీ స్థాపించారు. వ్యవస్థాపక అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. దళితులు బహుజనులు, అణగారిన వర్గాల హక్కులు, సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. అణగారిన వర్గాలకు న్యాయం జరగాలనే లక్ష్యంతో సామాజిక ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సమానత్వం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి వంటి అంశాలపై తన గళాన్ని వినిపిస్తున్నారు. సామాజిక సేవతో పాటు రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేసేందుకు యాదయ్య ప్రయత్నించారు. గత ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి రాజకీయ రంగంలో తన ప్రస్థానాన్ని చాటుకున్నారు. గత ఏడాది ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా దళిత రత్న అవార్డు కూడా అందుకున్నారు. తాజాగా గౌరవ డాక్టరేట్ లభించడం ఆయన సేవా ప్రయాణానికి మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. ఒక వ్యక్తి చేసే సేవలకు లభించే గుర్తింపు మరింత మందిని సామాజిక బాధ్యత వైపు నడిపిస్తుంది. ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే వారికి లభించే గౌరవాలు సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయి. బొజ్జ యాదయ్యకు లభించిన గౌరవ డాక్టరేట్ పట్ల గణపురం గ్రామస్తులు, అభిమానులు, పలువురు సామాజిక ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ గౌరవం ఆయనలో మరింత సేవా స్ఫూర్తిని నింపి, భవిష్యత్తులో ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు మరింత అంకితభావంతో పనిచేసేందుకు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షిస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం..
గోపాలపురంలో తాగునీటి కష్టాలు!

-రోడ్డు పనుల్లో పగిలిన మిషన్ భగీరథ పైపులు
-వారం రోజులుగా నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు. ఎంపీడీవోకు సర్పంచ్ ఫిర్యాదు

మాడ్గులపల్లి//నల్గొండ//నవంబర్ 16:(తెలంగాణ పత్రిక):-



అభివృద్ధి పనుల పేరుతో జరుగుతున్న రోడ్డు విస్తరణ, గ్రామీణుల గొంతు ఎండబెడుతోంది. మాడ్గులపల్లి మండలం గోపాలపురం గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి పైపులైన్లు ధ్వంసమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కన్నెకల్ జంక్షన్ నుండి తిప్పర్తి వరకు సాగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా, గోపాలపురం మరియు దేవునిగోపాలపురం గ్రామాల్లోని మిషన్ భగీరథ, ఇతర మంచినీటి పైపులైన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి ఫలితంగా గత వారం రోజులుగా గ్రామానికి నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ విషయంపై రోడ్డు విస్తరణ అధికారులను నిలదీస్తే, తమకు ఎలాంటి సంబంధం లేదంటూ నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని సర్పంచ్ వీరబోయిన నాగరాజు ఆరోపించారు. తక్షణమే సంబంధిత మిషన్ భగీరథ, రోడ్డు విస్తరణ అధికారులకు ఆదేశాలు ఇచ్చి, పగిలిన పైపులకు మరమ్మతులు చేయించాలని కోరుతూ సోమవారం ఆయన మాడ్గులపల్లి ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. అధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి ఎద్దడిని నివారించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థానం
కార్యాలయంలో సీల్ టెండర్ల బహిరంగ వేలం



పాపన్నపేట, నవంబర్ 16:(తెలంగాణ పత్రిక)

శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానం కార్యాలయంలో ఒక్క సంవత్సరం కాల పరిమితి గాను సీల్ టెండర్ బహిరంగ వేలం నిర్వహించారు. 1. దేవస్థానం వద్ద కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు (1,21,10,000/-) 1కోటి 21లక్షల 10వేల రూపాయలుకు/- ణ.లింగోజి మెదక్ గారు హక్కు పొంది ఉన్నారు, 2. దేవస్థానం వద్ద ఓడిబియ్యం పోగు చేసుకునే హక్కు (1,13,10,000/-) 1కోటి 13లక్షల 10వేలరూపాయలుకు/- S.బాలరాజ్ నాగ్సన్ పల్లి గారు హక్కు పొంది ఉన్నారు, 3.దేవస్థానం వద్ద పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు (34,50,000/-) 34లక్షల 50వేల రూపాయలుకు/- దీ. నరస గౌడ్ నాగ్సన్ పల్లి గారు హక్కు పొంది ఉన్నారు, 4. పాదరక్షకులు భద్రపరచు స్థలం (7,30,000/-) 7లక్షల 30వేల రూపాయలకు/- వీ. దుర్గ గౌడ్ నాగ్సన్ పల్లి గారు హక్కు పొంది ఉన్నారు, మిగతా టెండర్లు టెండర్దారులు ఆసక్తి చూపనందున వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం జూ మఠం వీరేశం గారు, మెదక్ జిల్లా పర్యవేక్షకులు రంగారావు గారు, దేవస్థానం సిబ్బంది, టెండర్ దారులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలోనే సంక్షేమ పథకాలు

-మండలానికి 487 నూతన పింఛన్లు

ముధోల్:16నవంబర్(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ రావుల గంగారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముధోల్ మండలానికి నూతనంగా 487 పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో అర్హులైన వారికి అందని పింఛన్లను కాంగ్రెస్ పార్టీ హయాంలో అందినట్లు తెలిపారు. దీంతో ముధోల్ మండలంలో నూతన పింఛన్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడంతో పాటు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోస్లే నారాయణ రావు పటేల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



డిసెంబర్ 11 నుండి 22 వరకు కె లో ఇండియా గేమ్స్

-వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

కామారెడ్డి, నవంబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 11 నుండి 22 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ, ప్రచారం, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై ఈ రోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఈ మేరకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీమతి వాణి ప్రసాద్, వైస్ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవి, కామారెడ్డి జిల్లా కలెక్టర్ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, జిల్లా యువజన , క్రీడల అధికారి శ్రీ రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ విజయ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ మల్లికార్జున్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకట్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీమతి సౌజన్య, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీ షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించే ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో క్రీడా పోటీలను ప్రత్యక్షంగా వీక్షించి క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. తద్వారా యువతలో క్రీడల పట్ల ఆసక్తి, క్రీడా స్ఫూర్తి మరింత పెంపొందుతాయని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, యువతలో క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు విద్యాశాఖ, క్రీడాశాఖ, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.

తెలంగాణ రక్షణ సేన కవితక్క కు ఘన స్వాగతం

-భిక్నూర్ టోల్గేట్ వద్ద సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం

కామారెడ్డి, నవంబర్ 16,

(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవితక్క నిజామాబాద్ వెళ్తున్న తరుణం లో సోమవారం తెలంగాణ రక్షణ సేన ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో కవితక్కని భిక్నూర్ టోల్గేట్ వద్ద కలిసి పుష్ప గుచ్చాము అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ సంపత్ గౌడ్ మాట్లాడుతూ కవిత క్కతోనే తెలంగాణ లో బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ లో టి ఆర్ ఎస్ జెండా ఎగురవేయడం కాయమన్నారు. అంతకు ముందు కవితక్క కు పుష్ప గుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో టి ఆర్ ఎస్ మండల సదాశివనగర్ అధ్యక్షుడు సాయగౌడ్, లింగంపేట్ అధ్యక్షుడు సాయిరాం, జిల్లా యూత్ అధ్యక్షుడు జైల్ సింగ్, గాంధారి అధ్యక్షులు కృష్ణ మూర్తి, మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, తాడ్వాయి సీనియర్ నాయకులు సంతోష్, సదాశివనగర్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు శివ, రాము, వినోద్, టి ఆర్ ఎస్ సదాశివనగర్ మహిళ అధ్యక్షురాలు సంధ్య, రామారెడ్డి మహిళ అధ్యక్షురాలు లత, గాంధారి మహిళా అధ్యక్షురాలు సునీత, లింగంపేట్ మహిళ అధ్యక్షురాలు సావిత్రి, వడ్ల లత,కుమ్మరి గంగమణి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

ఎల్ ని నో ప్రభావం వల్ల వానకాల వర్షాలు కురువకపోవడంతో రైతులు వేసిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి లలిత



కల్వకుర్తి నవంబర్ 16 తెలంగాణ పత్రిక

చంద్రధన గ్రామంలో ఎల్ నినో ప్రభావం వల్ల వాన కాలం వర్షాలు కురువక పోవడంతో రైతులు వేసిన పంటలు పత్తి, మొక్కజొన్న,పంటలు బాగా దెబ్బతిన్నాయి అలాగే భూగర్భ జలాలు కూడా అడుగంటి పోయి వరి సాగు చేసిన రైతుల పంటలు ఎండిపోయాయి అందువలన గ్రామంలో గ్రామ వ్యవసాయాధికారి లలిత పర్యటించి రైతు ఆవుల బాలకిష్టయ్య ఎండిన వరి పంటను పరిశీలించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ, సుధాకర్ ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి, ,రైతు ఆవుల బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

జేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా శ్రీలత బాధ్యతల స్వీకరణ

తెలంగాణ పత్రిక చారకొండ, నవంబర్ 16:



నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల పరిధిలోని జేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పి. శ్రీలత డిప్యూటేషన్‌పై నియమితులై సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు జేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన మల్లేష్‌ను మండల పరిధిలోని శాంతిగూడెం గ్రామానికి డిప్యూటేషన్‌పై బదిలీ చేయడంతో జేపల్లి కార్యదర్శి స్థానం ఖాళీ అయింది. దీంతో వంగూరు మండలం సర్వారెడ్డిపల్లి గ్రామంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పి. శ్రీలతను డిప్యూటేషన్‌పై జేపల్లి గ్రామానికి నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.శ్రీలత గతంలో 2020 ఏప్రిల్ 25 నుంచి 2024 జూలై 31 వరకు జేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు. గతంలో ఇదే గ్రామంలో విధులు నిర్వహించిన అనుభవం ఉన్న ఆమె తిరిగి బాధ్యతలు స్వీకరించడంతో గ్రామ పంచాయతీ పరిపాలన మరింత సజావుగా సాగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వంఆర్థిక భరోసా

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



కామారెడ్డి ,నవంబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కామారెడ్డిలో సోమవారం జరిగిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సామాజిక భద్రతతో పాటు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు ప్రతి పేద కుటుంబానికి భరోసా ప్రతి ఇంత సంతోషం ఇదే ప్రజా పాలన సంకల్పం. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్ రెడ్డి, అనంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భీంరెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, యాదవరెడ్డి, సుతారి రమేష్, మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, సందీప్, బాగారెడ్డి, సుదర్శన్, భూమాగౌడ్, ఆశబోయిన శ్రీనివాస్, సిరాజ్, నాగరాజు, రాజబాబు గౌడ్, కధీర్, తతిదారులు పాల్గొన్నారు.మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ కుటుంబాలకు షబ్బీర్ అలీ పరామర్శ

కామారెడ్డి , నవంబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గం భిక్నూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటిపాముల విజయ్ గౌడ్ సోదరులు కిరణ్ గౌడ్ మరణించడంతో, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పరామర్శించారు.అదేవిధంగా బస్వాపూర్ గ్రామ సర్పంచ్ స్వామి తల్లిదండ్రులు తుడుం భూదవ, రామయ్య గార్ల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యంగా ఉండాలని షబ్బీర్ అలీ సూచించారు.

లబ్ధిదారులకు నూతన పింఛన్ పత్రాలు అందజేత





-పేదల ముఖాల్లో ఆనందం నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..
-రాయపర్తి మండలంలో 940 మందికి నూతన పింఛన్లు
-పింఛన్లు పత్రాలు అందడంతో లబ్ధిదారుల్లో ఆనందం

పాలకుర్తి/రాయపర్తి(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

అర్హులైన నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపే దిశగా ప్రజా ప్రభుత్వం మరో ముందడుగు వేసిందన్నారు. ఇందులో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అర్హులైన 940 మంది లబ్ధిదారులకు నూతన పింఛను పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి రాయపర్తి మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు పుష్పగుచ్ఛాలతో స్వాగతిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి, పేద కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతలని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వారికి పింఛన్ల రూపంలో ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందని తెలిపారు. ప్రతి కుటుంబంలో సంక్షేమ వెలుగులు నిండాలనే ఉద్దేశంతో అర్హులైన వారికి నూతన పింఛన్లు మంజూరు చేస్తున్నామని, రాయపర్తి మండలంలో 940 మందికి పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమని పేర్కొన్నారు. పింఛన్ ద్వారా లబ్ధిదారులకు ప్రతినెలా ఆర్థిక చేయూత అందుతుందని, ముఖ్యంగా వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, గ్రామస్థాయిలో ఏ ఒక్క అర్హుడూ సంక్షేమ ఫలాలకు దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నూతన పింఛన్ల మంజూరు కావడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. తమకు ఆర్థిక భరోసా కల్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి లబ్ధిదారులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల మధ్యకు వచ్చి తమ సమస్యలను తెలుసుకుంటూ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంపై ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, నూతన పింఛన్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దుమ్ము, ధూళితో నరకయాతన అడిగితే కాంట్రాక్టర్ల బెదిరింపులు!





-మాడుగులపల్లి - ఎల్లమ్మగూడెం రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం
-కాంట్రాక్టర్లు చెప్పిందే వేదం అన్నట్లుగా ప్రవర్తిస్తున్న అధికారులు
-అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలనీవాసుల భోజనంలో దుమ్ము పడటం
-నీళ్లు చల్లకపోవడంతో సుందర్ నగర్ వాసుల ఇళ్లలోకి చేరుతున్న దుమ్ము
-దండం పెట్టి వేడుకున్నా కనికరించడం లేదు -- స్థానికుడు రాచకొండ నాగరాజు ఆవేదన

మాడుగులపల్లి//నల్గొండ నవంబర్ 16:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రం నుండి ఎల్లమ్మగూడెం వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు స్థానిక ప్రజలకు శాపంగా మారాయి. నిబంధనల ప్రకారం రోడ్డు పనులు జరిగే చోట దుమ్ము లేవకుండా నీళ్లు చల్లాల్సి ఉన్నప్పటికీ, సంబంధిత కాంట్రాక్టర్ అధికారులు కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు దీంతో సుందర్ నగర్ కాలనీ వాసులు దుమ్ము, ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆహారంలోనూ దుమ్ము.. అనారోగ్య భయం రోడ్డు పనుల నిమిత్తం మట్టిని తరలిస్తున్న టిప్పర్లు నిరంతరం తిరుగుతుండటంతో విపరీతమైన దుమ్ము లేస్తోంది. రోడ్డు పక్కనే ఉన్న సుందర్ నగర్ ఇళ్లల్లోకి ఈ దుమ్ము నేరుగా చేరుతుండటంతో ఇళ్లన్నీ మట్టిమయమవుతున్నాయి. కనీసం ఇంట్లో వండుకున్న ఆహార పదార్థాలలో కూడా దుమ్ము పడుతోందని, దీంతో ఏం తినలేని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని భయాందోళన చెందుతున్నారు. దండం పెట్టి వేడుకున్నా పట్టించుకోకుండా పైగా బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక నివాసి రాచకొండ నాగరాజు తన గోడును వెళ్లబోసుకున్నారు. దుమ్ము భరించలేక సదరు సూపర్‌వైజర్‌కు చేతులెత్తి దండం పెట్టి వేడుకున్నా మా బాధను ఏమాత్రం వినిపించుకోవడం లేదు. పనులు జరిగేటప్పుడు అలాగే వస్తుంది, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ ఎదురు బెదిరిస్తున్నారు. మా గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని దయనీయ స్థితిలో ఉన్నాం అని ఆయన కన్నీటిపర్యంతమయ్యారు. అధికారులు స్పందించాలని వేడుకోలు నిబంధనలు గాలికొదిలి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సుందర్ నగర్ వాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, కనీసం రోజుకు రెండుసార్లు ఉదయం, సాయంత్రం రోడ్డుపై నీళ్లు చల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలంగాణ పోరాట ఉద్యమకారుల హక్కులను ప్రభుత్వం గుర్తించాలి

-కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం

కామారెడ్డి , నవంబర్ 16,
(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ పోరాట ఉద్యమ కారుల హక్కులను ప్రభుత్వం గుర్తించాలని, సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ పోరాట ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అడ్వైజర్ గుండా దాస్ ఎల్లం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు కష్టపడిన ఉద్యమకారులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే పెన్షన్, ఇంటి స్థలం ఇస్తామని, మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. తెలంగాణ కోసం జైలు కేసులు, బైండవర్లు, ఎఫ్ఐఆర్ అయినా ఉద్యమకారులు అనేక మంది ఉన్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలు చేసి అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని అని కోరారు. పార్టీలకు అతీతంగా జరిగిన ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. కామారెడ్డి పట్టణంలో కళాభారతి లో జరుగు ఉద్యమకాల సమావేశం జరిపేలా తీర్మానించారు. తేదీ 16- నవంబర్- 2026 మేదులుకొని వారం రోజుల లోపు ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు పూర్తి ఆధారాలతో ఆయా మండల ఇన్చార్జి లకు దరఖాస్తులు అందివాలన్నారు. జిల్లాలో కలెక్టర్, ఎస్పీ ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యే, ప్రభుత్వంలోని ముఖ్యులకు వినతి పత్రాలు అందజేయాలని తీర్మానించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సహకరించిన పాత్రికేయులకు ఉద్యమకారులకు వర్తించే రాయితీలపై చర్చించారు. క్రియాశీలక ఉద్యమ కళకారులకు అన్ని రకాల రాయితీలు వర్తించేలా తీర్మానించారు. ఈ సమావేశంలో రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి రాజేశ్వర్, రాజా గౌడ్, నాగర్తి మల్లేష్ రెడ్డి, ముదాం శంకర్ పటేల్ బాబు, అశోక్, రాజయ్య , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి మెడికల్ కాలేజీ అభివృద్ధికి రూ.24.40 కోట్ల నిధులు మంజూరు

-వైద్య విద్య, మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు.
-త్వరలో క్రిటికల్ కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ప్రారంభం.
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, నవంబర్ 16,
(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.24 కోట్ల 40 లక్షల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సోమవారం కామారెడ్డిలో వెల్లడించారు. మెడికల్ కాలేజీలో చేపట్టనున్న అభివృద్ధి పనులు, అదనపు మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వివరాలను ఆయన సోమవారం కాలేజీ ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 175, హెచ్ఎం అండ్ ఎఫ్ డబ్ల్యూ(సి2) ద్వారా ఈ నిధులను మంజూరు చేసిందని తెలిపారు. మెడికల్ కాలేజీ భవనాలు, బాలుర , బాలికల వసతి గృహాలు, వంటశాల, డైనింగ్ హాల్, ప్రిన్సిపల్ క్వార్టర్స్, తాగు నీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్ తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులను వినియోగిం చనున్నట్లు వివరించారు.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీగారు మాట్లాడుతూ

కామారెడ్డి మెడికల్ కాలేజీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వైద్య విద్యను బలోపేతం చేయడంతో పాటు సామాన్య, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీకి మంజూరైన రూ.24.40 కోట్లతో పలు కీలక అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు.

రూ.24.40 కోట్ల నిధులతో చేపట్టనున్న పనుల వివరాలు:

సివిల్ వర్క్స్: మెడికల్ కాలేజీ, బాలుర మరియు బాలికల హాస్టళ్లు, కిచెన్, డైనింగ్ హాల్, ప్రిన్సిపల్ క్వార్టర్స్‌కు సంబంధించిన సివిల్ పనులకు రూ.84 లక్షల 96 వేలు కేటాయించారు. వాటర్ సప్లై, శానిటరీ పనులు,మెడికల్ కాలేజీ, బాలుర మరియు బాలికల హాస్టళ్లు, కిచెన్, డైనింగ్ హాల్, ప్రిన్సిపల్ క్వార్టర్స్‌లో నీటి సరఫరా, పారిశుద్ధ్య సదుపాయాల కోసం రూ.21 లక్షల 57 వేలు కేటాయించారు. రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలు ఎం సి డబ్ల్యూరోడ్లు, వాటర్ డ్రైనేజీ, సంపు, మిషన్ భగీరథ



కనెక్షన్, 33 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్, 700 ఆర్ఎంటీ కాంపౌండ్ వాల్, బీటీ రోడ్డు నిర్మాణం తదితర పనులకు రూ.1 కోటి 10 లక్షలు కేటాయించారు. ఎలక్ట్రిఫికేషన్, ఎలక్ట్రో మెకానికల్ సర్వీసెస్: విద్యుత్ సదుపాయాలు, ఎలక్ట్రికల్ , మెకానికల్ సంబంధిత పనులకు రూ.17 లక్షల 78 వేలు కేటాయించారు. ఎల్ ఎస్ప్రొవిజన్స్ సివిల్ వర్క్స్ అదనపు సివిల్ పనుల కోసం రూ.1 కోటి 9 లక్షలు కేటాయించారు. అమ్యూనిటీస్, ఎల్ ఎస్ ప్రొవిజన్స్: సివిల్ వర్క్స్, వాటర్ సప్లై, శానిటరీ పనులకు రూ.1 కోటి 10 లక్షలు కేటాయించారు. లిఫ్ట్ సదుపాయాలు మెడికల్ కాలేజీలో రెండు లిఫ్టుల ఏర్పాటు సహా వివిధ అదనపు అభివృద్ధి పనులను కూడా ఈ నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి కామారెడ్డి ప్రజల తరఫున, మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు మరియు వైద్య సిబ్బంది తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.

కామారెడ్డి మెడికల్ కాలేజీకి 32 పీజీ సీట్లు మంజూరు కావడం సంతోషకరం కామారెడ్డి మెడికల్ కాలేజీ రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన వైద్య విద్యా సంస్థగా ఎదుగుతోందని, దీనికి అదనంగా 32 పీజీ సీట్లు మంజూరు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని షబ్బీర్ అలీ అన్నారు. పీజీ సీట్ల మంజూరుతో వైద్య విద్యలో ఉన్నత చదువులకు మరిన్ని అవకాశాలు లభించడంతో పాటు, భవిష్యత్తులో నిపుణులైన వైద్యులను తయారు చేయడానికి ఈ కాలేజీ వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కామారెడ్డి మెడికల్ కాలేజీ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని, అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తుందని స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనం అందించాలి

ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, బోధనా సిబ్బంది, సంబంధిత అధికారులకు షబ్బీర్ అలీ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు కేవలం నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, వారి ఆరోగ్యం, సంక్షేమం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన మరియు పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని కోరారు. ఈరోజు మనం విద్యార్థులకు అందించే విద్య, సదుపాయాలు, మంచి భోజనం వారి భవిష్యత్తుకు పునాది అవుతాయి. ఇక్కడ చదువుకునే విద్యార్థులు రేపు దేశానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాలి. పేద ప్రజలకు అండగా నిలిచే నిబద్ధత కలిగిన వైద్యులుగా వారు తయారవ్వాలి. అందుకు కాలేజీ యాజమాన్యం, బోధనా సిబ్బంది సమష్టిగా కృషి చేయాలి" అని ఆయన పేర్కొన్నారు.

త్వరలో క్రిటికల్ కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ప్రారంభం.

కామారెడ్డి వైద్య రంగ అభివృద్ధికి మరో ముందడుగుగా త్వరలోనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ద్వారా క్రిటికల్ కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని షబ్బీర్ అలీ వెల్లడించారు. ఈ రెండు వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తే అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు మెరుగైన చికిత్స అందించడంతో పాటు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ముఖ్యంగా పేద కుటుంబాలు అత్యవసర వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. కామారెడ్డి మెడికల్ కాలేజీని మరింత అభివృద్ధి చేసి, అన్ని రకాల వైద్య సేవలు అందించే స్థాయికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని, కాలేజీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, వైద్య విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ ఉమారాణి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్‌డబి అధికారులు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపుల్ మెడికల్ కాలేజీ సిబ్బంది పాత్రికేయ మిత్రులు నాయకులు పాల్గొన్నారు.

రూ.3.50 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం.. పనుల్లో నాణ్యత ఏదీ







-నాసిరకం మెటీరియల్‌తో పనులు.. ఇసుకకు బదులుగా డస్ట్ వినియోగం!
-అధికారుల పర్యవేక్షణ కరువు.. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా పనులు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు

తెలంగాణ పత్రిక చారకొండ:నవంబర్ 16

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలో రామాపురం గ్రామం నుంచి మండల కేంద్రం చారకొండ వరకు చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులపై నాణ్యతాపరమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు రూ.3.50 కోట్ల నిధులతో చేపడుతున్న ఈ రోడ్డు నిర్మాణ పనుల్లో నిబంధనలు పాటించడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు నిర్మాణంలో నాసిరకం మెటీరియల్ వినియోగిస్తున్నారని, ఇసుక ఉపయోగించాల్సిన చోట డస్ట్‌తోనే పనులు సరిపెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న రోడ్డు పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వకుండా కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా పనులు కొనసాగిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పనులు జరుగుతున్న సమయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కనిపించడం లేదని, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పనులు నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం ప్రజల ప్రయాణ సౌకర్యం కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం పనుల నాణ్యతపై ప్రశ్నలు తలెత్తడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిం చాలని, ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యతను తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.రోడ్డు నిర్మాణ పనులు నిబంధనల ప్రకారం నాణ్యతతో జరిగేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవ హరించే కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులపై విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

తమ్ముడు పోయిన అర్జున్ జన్మదిన సందర్భంగా జ్యోతి హాస్పటల్లో రక్తదాన శిబిరం ఏర్పాటు

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 16:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో తమ్మడ బోయిన అర్జున్ జన్మదిన సందర్భంగా మిర్యాలగూడలో జ్యోతి హాస్పిటల్ లో తమ్మడ బోయిన అర్జున్ అన్న సైన్యం ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున రక్తదానం చేయడం జరిగింది. సుమారు 30మంది యువకులు రక్తదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది అనారోగ్యంతో ఉండి ఆసుపత్రిలో చేరిన తర్వాత రక్తం సరిపోక సకాలంలో రక్తం అందుబాటులో లేక అనేక మంది ప్రాణాలు కోల్పోతుంటారు అనే సంగతి అందరికి తెలిసిందే. అలాంటి ఆపదలో ఉన్నవారికి రక్తం అందించాలని సదుద్దేశంతో మా వంతుగా అనారోగ్యంతో రక్తం అవసరమున్న రోగులకు రక్తం అందించాలని వారి ప్రాణాలు కాపాడాలని ఈరోజు అర్జున్ జన్మదిన సందర్భంగా కోరుతున్నామని వారు అన్నారు.



జగిత్యాల పట్టణ ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

జగిత్యాల, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల పట్టణ ఆర్ఎంపీ పీఎంపీ సంఘం నూతన పట్టణ కార్యవర్గ ఎన్నికలు సోమవారం జిల్లా నాయకత్వం సమక్షంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జగిత్యాల పట్టణ అధ్యక్షుడిగా మూగల వెంకటస్వామి కార్యదర్శిగా భోగ సాగర్ కోశాధికారిగా పిండేరు శ్రవణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి జిల్లా సంఘం అధ్యక్షుడు కుసుమ శంకర్ కార్యదర్శి చంద్రశేఖర రావు కోశాధికారి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నాయకత్వం నూతనంగా ఎన్నికైన పట్టణ కార్యవర్గానికి అభినందనలు తెలియజేసి సంఘం అభివృద్ధికి ఆర్ఎంపీ పీఎంపీల ఐక్యతకు కృషి చేయాలని ఆకాంక్షించారు. 12--13 సంవత్సరాల తర్వాత జగిత్యాల పట్టణ సంఘానికి ఎన్నికలు నిర్వహించడంతో సభ్యుల్లో నూతన ఉత్సాహం నెలకొందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సంఘం బలోపేతానికి సభ్యుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని వెల్లడించారు.

కెసిఆర్ మళ్లీ సీఎం కావాలంటూ ఏడుపాయల నుంచి ఎర్రవల్లికి పాదయాత్ర

-ఏడుపాయల నుంచి ఎర్రవల్లికి బీఆర్ఎస్ నేతల పాదయాత్ర
-కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని వనదుర్గమ్మకు ప్రత్యేక పూజలు



పాపన్నపేట, నవంబర్ 16:(తెలంగాణ పత్రిక)

తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని, ఆకాంక్షిస్తూ సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఏడుపాయల నుంచి ఎర్రవల్లికి పాదయాత్ర చేపట్టారు. కల్వకుంట్ల సర్పంచ్ అందే కొండల్ రెడ్డి, శంకరంపేట మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో యాత్ర ప్రారంభమైంది. ముందుగా ఏడుపాయల వన దుర్గమ్మను దర్శించుకుని కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని కెసిఆర్ కు అందజేసేందుకు ఎర్రవల్లికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, తెలంగాణలో బీఆర్ఎస్ పాలన రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలా గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ కనకరాజు, నవీన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లీలా హాస్పిటల్ సిబ్బందికి దుప్పట్ల పంపిణీ



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 16:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడలోని లీలా హాస్పిటల్ యాజమాన్యం వారి సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఎలైట్ ఆధ్వర్యంలో సోమవారం నాడు హాస్పటల్ సిబ్బందికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా లీలా హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న సుమారు 70 మంది సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఆసుపత్రిలో నిరంతరం సేవలందిస్తూ రోగులకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బందిని అభినందిస్తూ, చలికాలంలో వారికి ఉపయోగపడాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఎలైట్ అధ్యక్షులు లయన్ పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కార్యదర్శి లయన్ నాసబోయిన రామకృష్ణ, కోశాధికారి లయన్ గుడిపాటి రవికుమార్, జెడ్సీ లయన్ ఉప్పల రవికుమార్ హాజరయ్యారు. అదే విధంగా క్లబ్ సభ్యులు లయన్ ఇంద్రకంటి ఇంద్రారెడ్డి, లయన్ సాధు కిరణ్ కుమార్, లయన్ ఎక్కల చంద్రశేఖర్ , లయన్ రాంబాబు సోమ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో లీలా హాస్పిటల్ మానేజింగ్ డైరెక్టర్ లయన్ రాజేశ్ రెడ్డి కూడా పాల్గొని తమ సహకారాన్ని అందించారు. హాస్పిటల్ యాజమాన్యం అందించిన సహకారానికి లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఎలైట్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో సమాజంలోని వివిధ వర్గాలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు.

గోపన్‌పల్లి బస్తీ దవాఖానాలో వైద్యులు, నర్సులు, మందుల కొరత వెంటనే పరిష్కరించాలి

-అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన రాగం హరి శంకర్ యాదవ్.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం నవంబర్ 16.



నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి వీకర్ సెక్షన్ బస్తీ దవాఖానాలో వైద్యులు, నర్సులు మరియు అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని రాణి , రాజు ముదిరాజ్ నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన రాగం హరి శంకర్ యాదవ్ గోపన్‌పల్లి బస్తీ దవాఖానాను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ (ఎం ఓ) ని కలిసి, దవాఖానాలో వైద్యులు, నర్సుల నియామకంతో పాటు అవసరమైన మందుల కొరత కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎం ఓ ని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారులు వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాణి , రాజు ముదిరాజ్ , పరమేష్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి లో పలు అభివృద్ధి పనులు వేగవంతం.

-వాల్ టు వాల్ సీసీ రోడ్ల నిర్మాణానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం నవంబర్ 16.



శేరిలింగంపల్లి డివిజన్. నెహ్రూనగర్, గోపినగర్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల సేవే లక్ష్యంగా భావిస్తూ శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ లోని ప్రతి బస్తీలో, కాలనీలో డ్రైనేజీ, పైప్ లైన్, సీసీ రోడ్లు, త్రాగు నీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. బస్తీ వాసులందరూ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సంపూర్ణంగా సహకరించాలని.. రోడ్డుకు అడ్డుగా ఉన్న అరుగులను, ర్యాంపులను స్వచ్ఛందంగా తొలగించి వాల్ టు వాల్ రోడ్డువేయడానికి సహకరిస్తే, బస్తీ వాసులందరికీ ఎంతో సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉపయోగపడుతుందని, రాబోయే తరాలకు కూడా మేలు జరుగుతుందని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. నెట్వర్క్ లేని బస్తీలలో డ్రైనేజీ పైప్ లైన్ వసతి కల్పించి నూతనంగా సీసీ రోడ్లు వేయిస్తున్న కార్పొరేటర్ కి బస్తీ వాసులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ , బీమన్ శ్రీను, వెంకటయ్య, విజయ్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

కల్వలపాలెం గ్రామ వాసికి అంబేద్కర్ జాతీయ అవార్డు బహుకరణ



మాడ్గులపల్లి//నల్గొండ//నవంబర్ 16:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం కల్వెలపాలెం గ్రామానికి చెందిన చిట్యాల గోపాల్ తండ్రి రాములు -వెంకటమ్మ కుమారుడుకి ణతీ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును బహుజన సాహిత్య అకాడమీ వారు మన దేశ రాజధాని ఢిల్లీ లో వారికి బహుకరించి సత్కరించడం జరిగింది. గోపాల్ కి ఈ అంబేద్కర్ జాతీయ అవార్డు రావడం మనకు మన గ్రామానికి చాలా గర్వకారణం, గోపాల్ అసలైన అంబేద్కర్ ఆశయాలు కలిగి బహుజన వాదాన్ని సమాజంలోకి తీసుకువెళ్తూ, అలాగే ఎన్నో సేవ కార్యక్రమాలు చేసే వ్యక్తి. పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బోధ చేయడం. మన గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకులాల్లో సీట్లు సాధించడం కొరకు ఉచితంగా పుస్తకాలు అందచేయడం వంటి ఎన్నో సేవ కార్యక్రమాలు చేసారు. అలాగే అంబేద్కర్ స్థాపించిన ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ సంఘం లో దేవరకొండ అధ్యక్షుడుగా ఉంటూ అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేస్తూ సమాజసేవలో తనవంతు బాధ్యతను నిర్వహిస్తూ మంచి అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి ఆ గ్రామ చిట్యాల గోపాల్ హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

విరమణ ప్రయోజనాల'పై 10శాతం వడ్డీ చెల్లించాల్సిందే

-రిటైర్డ్ ఉద్యోగికి అనుకూలంగా హైకోర్టు తీర్పు..

-వారాల్లోగా చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశం

-టాప్రా రాష్ట్ర నాయకులు జగదీష్ చంద్ర డిమాండ్



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 16:(తెలంగాణ పత్రిక):-

ఉద్యోగ విరమణ (రిటైర్‌మెంట్ బెనిఫిట్స్) విషయంలో రిటైర్డ్ ఉద్యోగులకు అనుకూలంగా హైకోర్టు కీలక తీర్పు వెలువరించిందని టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తాము ఉత్తర్వుల్లో పేర్కొన్న గడువులోగా కక్షిదారుకు ఉద్యోగ విరమణ ప్రయోజనాలు చెల్లించ లేదని, ఆ కారణంగా మొత్తం ప్రయోజనాలపై 10శాతం వడ్డీని ఆయనకు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందని వివరించారు. ఆ వడ్డీ మొత్తాన్ని మూడు వారాల్లోగా కక్షిదారుకు ఇవ్వాలని, లేని పక్షంలో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ సుల్తానియా తమ ఎదుట ప్రత్యక్షంగా హాజరుకావాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసిం దన్నారు. కామారెడ్డికి చెందిన బేతి కోనారెడ్డి రిటైర్డ్ ఎస్సై! ఆయన 2024 డిసెంబరు 31న ఉద్యోగ విరమణ చేశారని ఏడాది గడిచినా తనకు ఉద్యోగ విరమణ తాలూకు ప్రయోజనాలు అందకపోవడంతో ఆయన గత ఫిబ్రవరి 23న హైకోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు. విచారణ చేపట్టిన జస్టిస్ మాధవీదేవి ధర్మాసనం.. ఆరు వారాల్లో పిటిషనర్‌కు సంబంధించిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను చెల్లించాలని, లేకపోతే రిటైర్ అయినప్పటి నుంచి చెల్లింపు తేదీ వరకు 10శాతం వడ్డీ చెల్లించాలని తీర్పు వెలువరించిందని తెలిపారు. అయితే ఆరు వారాలు గడిచినా ఈ తీర్పు అమలు కాలేదంటూ కోనారెడ్డి, కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారని తాజాగా ఈ పిటిషన్‌పై జస్టిస్ మాధవీదేవి విచారణ జరిపారని వివరించారు. పిటిషనర్ తరఫున న్యాయవాది రాజశేఖర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ ఆరువారాల గడువులోగా పిటిషనర్‌కు ఉద్యోగ విరమణ ప్రయోజనాలను చెల్లించలేదని.. కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైన నేపథ్యంలో బెనిఫిట్స్ మాత్రమే క్లియర్ చేశారని. కోర్టు ఆదేశాల మేరకు 2024 డిసెంబరు 31 నుంచి ఈ ఏడాది నవంబరు వరకు అంటే దాదాపు 23 నెలలకు 10 శాతం వడ్డీ చెల్లించలేదని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం వడ్డీ చెల్లింపుపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వ న్యాయవాదిని కోరగా ఆయన సమయం ఇవ్వాలని కోరారని దీంతో విచారణ డిసెంబరు 4వ తేదీకి వాయిదా వేశారని తెలిపారు. ఆ లోగా వడ్డీ చెల్లించకపోతే ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ప్రత్యక్షంగా హాజరుకావాలని ధర్మాసనం ఆదేశాలు జారీచేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా హైకోర్టు కోర్టు ఉత్తర్రని పర్యటలోకి తీసుకొని పదవీ విరమణ చేసిన పెన్షన్ దారులకు న్యాయం చేయాలని కోర్ డిమాండ్ చేశారు. సమావేశంలో టాప్రా నాయకులు పులి కృష్ణమూర్తి లక్ష్మీనారాయణ దీకొండ ప్రసాద్ ఉన్నారు.

"ప్రైవేటు ఆసుపత్రుల అధిక వసూళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి"

-రోగులకు అవసరం లేని వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, లేని జబ్బులను ఉన్నట్లు చెబుతున్న ఆసుపత్రులపై విచారణ చేపట్టాలి కఠినంగా శిక్షించాలి.

-తెలంగాణ జనతా పార్టీ (టిజేపి) రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్



కరీంనగర్ జిల్లా సవంబర్ 16 (తెలంగాణ పత్రికా ప్రతినిధి)

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగుల నుంచి వైద్య పరీక్షలు, చికిత్సల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలంగాణ జనతా పార్టీ (టిజేపి) రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ పేర్కొన్నారు. కొన్ని ఆసుపత్రుల్లో రోగులకు అవసరం లేని వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, లేని వ్యాధులను ఉన్నట్లు చెబుతూ ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే వైద్యం పేరుతో లక్షల కొద్ది భారీ బిల్లులు విధించడం వల్ల అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు వ్యాపారంగా మారకుండా ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అవినీతి మత్తులో మునిగిపోయారని తెలంగాణ జనతా పార్టీ (టిజేపి) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వైద్య పరీక్షల ధరలు, చికిత్సల బిల్లులు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. రోగులను అనవసర పరీక్షలకు గురిచేస్తూ, తప్పుడు వైద్య నిర్ధారణలు చేస్తున్న డాక్టర్స్ ప్రైవేట్ హాస్పటల్ యజమానులపై కఠినంగా శిక్షించాలని వారిని జైలుకు పంపాలని హాస్పిటల్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. విచారణలో నిర్ధారణ అయితే సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రైవేటు ఆసుపత్రుల అనుమతులను రద్దు చేసి సీజ్ చేయాలని తెలంగాణ జనతా పార్టీ (టిజేపి) రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే విధానాలను సహించేది లేదని, పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందే వరకు తెలంగాణ జనతా పార్టీ (టిజేపి) ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.. ఈ సమావేశంలో తెలంగాణ జనతా పార్టీ (టిజేపి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మిరియా. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్. జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జంకి అంజయ్య. తడిగొప్పుల వినోద్ కుమార్. కొమురయ్య ముదిరాజ్. ఉపేందర్. శ్రీనివాస్

సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఎల్. రమణ



-26 మంది నిరుపేదలకు 4,80,500 ఆర్థిక సహాయం అందజేత

జగిత్యాల, సవంబర్ 16 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లాల్లోని అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ సోమవారం జగిత్యాలలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ?ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యం కోసం దరఖాస్తు చేసుకున్న మొత్తం 26 మంది లబ్ధిదారులకు రూ. 4,80,500/- (నాలుగు లక్షల ఎనభై వేల ఐదు వందల రూపాయలు) విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ రోజురోజుకూ వైద్య ఖర్చులు విపరీతంగా పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితులలో అనుకోకుండ వచ్చే ప్రాణాంతక వ్యాధులు నిరుపేద కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని తెలిపారు. ఈ ఆర్థిక భారం నుండి పేద ప్రజలకు కొంత మేరకైనా ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగఎ డుతోందని పేర్కొన్నారు. గతంలో సిఫారసులు ఉంటేనే ఈ సహాయం అందే పరిస్థితి ఉండేదని కానీ ప్రస్తుతం పారదర్శకంగా దరఖాస్తుల ప్రక్రియ సజావుగా సాగుతోందని వెల్లడించారు. జగిత్యాల ప్రాంతంలోని నిరుపేదలకు వైద్య సహాయం అందించడంలో తమ కార్యాలయం ఎప్పుడూ ముందుంటుందని ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్ కోరుకంటి రాము తోట హరీష్ మాజీ జెడ్పిటిసి కొలముల రమణ సాగి సత్యం రావు వొళ్లెం మల్లేశం సర్పంచులు ఆకుల రమేష్ చెట్లపల్లి రమాభాస్కర్ పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు బర్కం మల్లేష్ తేలు రాజు వనమాల నిరంజన్ గంగిపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

"లిడ్ క్యాప్ భూములను దళితుల ప్రయోజనాలకే వినియోగించండి"

ఎ-"ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కోరిన మంద కృష్ణ మాదిగ"
-" సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే "

కరీంనగర్ జిల్లా నవంబర్ 16 (తెలంగాణ పత్రికా ప్రతినిధి)



గచ్చిబౌలి (రాయదుర్గం)లో యూనిటీ మాల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఆరున్నర ఎకరాల లిడ్ క్యాప్ భూముల కేటాయింపును వెంటనే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ గచ్చిబౌలిలో అత్యంత విలువైన లిడ్ క్యాప్ భూములను యూనిటీ మాల్‌కు కేటాయించడం అన్యాయమన్నారు. ఎస్సీ సామాజికవర్గాలకు చెందిన వ్యాపారులకు తగిన అవకాశాలు కల్పించని యూనిటీ మాల్‌కు, ఎస్సీల అభ్యున్నతి కోసం ఉద్దేశించిన లిడ్ క్యాప్ భూములను కేటాయించడం సమంజసం కాదని పేర్కొన్నారు. యూనిటీ మాల్‌కు కేటాయించిన ఆరున్నర ఎకరాల భూములను భేషరతుగా వెనక్కి తీసుకోవాలని, ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా పెట్రోల్ బంక్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్ కోసం ప్రభుత్వం కేటాయించిన మరో మూడున్నర ఎకరాల భూముల కేటాయింపులను కూడా రద్దు చేయించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగు రాష్ట్రాల్లో మరే సామాజికవర్గానికి లేనివిధంగా ఎస్సీలకు ఉద్దేశించిన లిడ్ క్యాప్ కార్పొరేషన్ వేలాది ఎకరాల భూములను కలిగి ఉందని తెలిపారు. దళితులకు చెందిన భూములను ఇతర సంస్థలకు కేటాయించే విధానానికి స్వస్తి పలకాలని సూచించారు. ప్రభుత్వమే చర్మ పరిశ్రమకు సంబంధించిన వివిధ విభాగాల్లో ఎస్సీలకు శిక్షణ ఇప్పించి, నైపుణ్యం సాధించిన వారితో పరిశ్రమలు స్థాపించేలా ప్రోత్సహించాలని కోరారు. లిడ్ క్యాప్ కార్పొరేషన్‌కు నూతన పాలకవర్గాన్ని కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

సీఎం దృష్టికి లిడ్ క్యాప్ భూముల వ్యవహారంలి

మంద కృష్ణ మాదిగ లేవనెత్తిన అభ్యంతరాలు, డిమాండ్లు, సూచనలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. ఈనెల 19న సిద్దిపేటలో జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభ సందర్భంగా మాదిగ సామాజికవర్గానికి చెందిన మంత్రి, ఎమ్మెల్యేల సమక్షంలో లిడ్ క్యాప్ భూముల కేటాయింపుతోపాటు మంద కృష్ణ మాదిగ ప్రస్తావించిన ఇతర అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తానన్నారు. వీలైతే ఈ భూముల వ్యవహారంపై ముఖ్యమంత్రి చేత కీలక ప్రకటన చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అంతేకాకుండా వివిధ వర్గాల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్నదని, ఆ తరహాలోనే లిడ్ క్యాప్ కార్పొరేషన్ కు సమర్థుడైన ఓ దళితుడిని చైర్మన్ గా నియమించాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్టు ఎమ్మెల్యే కవ్వంపల్లి చెప్పారు . ఈ కార్యక్రమంలో మంద కృష్ణ మాదిగతోపాటు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజం వెంకటస్వామి మాదిగ, కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ, సీనియర్ నాయకులు బోయిని కొమురన్న, జాతీయ నాయకుడు బొర్రా భిక్షపతి మాదిగ, కనకం అంజి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పట్ట భద్రుల గళం అయిత, బీసీ బిడ్డల స్వరం అయిత

-డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్.
-వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థి.
-నిరుద్యోగ యువత ఆశయ సాధనకు కృషి చేస్తా.
-బహుజన బిడ్డను గెలిపిద్దాం ఉద్యమ ఆకాంక్షలు నెరవేరుద్దాం.
-పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇన్చార్జ్ ఇస్మాయిల్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 16

పాలక పక్షాలు సామాజిక న్యాయం పాటించకుండా అగ్రవర్ణాలకు పెద్దపీట వేయగా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి తెలంగాణ ఉద్యమంలో అనేక సమస్యలు ఎదుర్కొని పోరాటం చేసిన బహుజన బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని గతంలో వాగ్దానాలు చేసిన వ్యక్తులు పాలక పక్షాలకు తోత్తులుగా మారిన సందర్భంలో విద్యార్థి ఉద్యమ నాయకునిగా తమకు అండగా నిలుస్తానని నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వాడిగా కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థి గా పిహెచ్డి సాధించి ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా పేదరికం నుంచి ప్రజా సమస్యలు తెలిసిన పౌరుడిగా మీ ముందుకు వస్తున్నానని మీలో ఒకడిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల బిడ్డగా నన్ను ఆశీర్వదించి సేవ చేసే భాగ్యం కల్పించాలని తెలంగాణ రక్షణ సేన వరంగల్ నల్గొండ, ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ ఇస్మాయిల్, అభ్యర్థి నలమాస శ్రీకాంత్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దళిత బీసీ వర్గాల బిడ్డగా మహబూబాద్ ప్రాంతానికి చెందిన ఒక బీసీ బిడ్డను ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలిపి పేద వర్గాల అభ్యున్నతి కోసం కవితమ్మ చేస్తున్న కృషికి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రులు అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం పేరుతో పార్టీ స్థాపించి రాజకీయ ప్రయోజనాల కోసం సొంత లాభాలు వాటాల కోసం భారతీయ రాష్ట్ర సమితిగా ఏర్పడి ప్రజల అభిప్రాయాలను ఉద్యమ ఆశయాలను నెరవేర్చకుండా భారత రాష్ట్ర సమితి ప్రజలను మోసం చేసిందని విద్యార్థి ఉద్యమకారులను విస్మరించి కేవలం ఆర్థిక అవసరాలే ప్రధాన అంశాలుగా అభ్యర్థులను నిలబెట్టి ఉద్యమకారులకు మోసం చేసిందని తెలంగాణ ఉద్యమంలో సర్వం కోల్పోయిన వారిని పక్కన పెట్టి అంగ బలం అర్థ బలం ఉన్న వారిని రాజకీయాల ప్రాధాన్యతనిస్తూ ఉద్యమకారుల కు మొండి చేయి చూపిందని అన్నారు. అలాగే అధికార కాంగ్రెస్ పార్టీ అనేకమైన హామీలు ఇచ్చి ఎన్నికల్లో విజయం సాధించినాక హామీలన్నీ తుంగలో తొక్కి అధికారమే పరమావధిగా రాజ మేలుతూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. కేంద్రంలో అధికారం చేలా ఇస్తున్న బిజెపి యాట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజలకు కుచ్చుటోపి పెట్టిందని దేశంలో ఉన్నటువంటి ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే, పోస్ట్ ఆఫీస్, ఇంకా అనేక రంగాలు ప్రైవేట్ పరం చేస్తూ ప్రజలను హత పాతాళానికి తొక్కేస్తుందని ప్రజలతో సంబంధాలు లేని వారిని ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి స్థానిక ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితిలు తీసుకొస్తుందని యద్దేవా చేశారు. బీసీ బిడ్డగా ప్రాంత వాసిగా ఉద్యమ నేతగా తాను చేసిన సేవలను గుర్తు ఉంచుకొని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఆశీర్వాదంతో తనకిచ్చిన ఈ టికెట్ అశోక్ నగర్ సాక్షిగా నిరుద్యోగు లుగా అవస్థలు పడుతున్న యువత అందరికీ తాను అండగా ఉంటానని గతంలో హామీలు ఇచ్చి గెలిచిన వ్యక్తులు అధికార పార్టీలకు తొత్తులుగా మారినట్లు తాను మారని ప్రమాణ పూర్తిగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు క్షేత్రస్థాయిలో తెలిసిన వ్యక్తిగా నెరవేరుస్తానని తనకు పట్టబద్రులు అవకాశం కల్పించి తన భుజాలపై చేతులు వేసి పనులు చేయించుకునే విధంగా నడుచు కుంటారని ఎమ్మెల్సీ అభ్యర్థి స్పష్టం చేశారు. ఇ రోజు వెలుగుమట్ల కార్యక్రమం మీకు తెలుసు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఆ రోజు విశారదన్ మహారాజ్ తో కలసి 3రోజులు నరవదికగా దీక్ష చేసి 400 కుటుం బాలకు ఇండ్ల పట్టాలు ఇప్పించాము రాహుల్ గాంధీ రోహిత్ వేముల చట్టం తెస్తామని ప్రమాణం చేసి పోయినాడు ఆ తర్వాత మేము హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పోయి నీలాదీస్తే రెండు రోజుల తరువాత మంత్రి వర్గాని ఏర్పాటు చేసుకోవటం జరిగింది సోమవారం కొత్తగూడెం అంటే నే సిం గరేణి మణికంఠం లాంటిది అలాంటి సింగరేణినీ ఇక్కడి బొగ్గు గనులను కేంద్రం ప్రైవేట్ పరం చేస్తూ బొగ్గు గనులను అమ్ముతుంది ఇక్కడ బిడ్డల ఉద్యోగా లను గాలి కీ వదిలేసి అమ్ముకొంటుంది కొత్తగూడెం లో డిగ్రీ చేసి కోల్ బెల్ట్ లో కాంట్రాక్ట్ కూలీలుగా నా పట్టభద్రుల బిడ్డలని ఉంచుతున్నారు. పోడు భూముల కోసం నా గ్రాడ్యుయేట్ బిడ్డలు పోరాడుతున్నారు అయినా భూమి కి పట్టలేదు, నిరుద్యోగ బిడ్డలకు ఉద్యోగం రావడం లేదు ఇది ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం అని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డి.వీరన్న, ఖమ్మం జిల్లా పార్లమెంటు ఇంచార్జీ అనిత చౌదరి, కుమార్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సముద్రాల క్రాంతి, , రాష్ట్ర ఐటీ వింగ్ అధ్యక్షుడు ఎల్కే. అశోక్ కుమార్ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి చైతన్య, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి వాసం రామకృష్ణ దోర, పినపాక నియోజకవర్గ ఇంచార్జి కోరం గణేష్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వాంకుడుతో రవి, ముసల రామకృష్ణ, విద్యార్థి విభాగం జిల్లా నాయ కులు లకావత్ సురేష్, మహిళా విభాగం జిల్లా నాయకురాలు గాయత్రి తదితరులు పాల్గొన్నారు

ప్రమాదాల నివారణే లక్ష్యంగా సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ (ఎస్ ఎంపీ) అమలుపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 16





కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సిసిఎల్) ఆధ్వర్యంలో సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ (ఎస్ఎంపి) అమలుపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్. వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, గనుల్లో జరిగే ప్రమాదాలను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ (ఎస్ ఎంపి)ను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కార్మికులందరూ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా కొత్తగూడెం, ఇల్లందు సత్తుపల్లి ఏరియాలకు చెందిన అన్ని గనులు, వివిధ విభాగాల అధికారులకు ఎస్ఎంపిటీమ్ సభ్యులకు భద్రతా నిర్వహణ ప్రణాళికపై 5 బ్యాచ్లుగా నవంబర్ 16వ తేదీ నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాన్ని అవగాహన కల్పించనున్నారు. గనుల్లో ప్రమాదాలకు దారితీసే పరిస్థితులను ముందుగానే గుర్తించడం, ప్రమాదాలను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవడం, ఉద్యోగుల భద్రతను నిర్ధారించడం, జీరో హార్మ్ (బ్యూరో హార్మ్) లక్ష్యాన్ని సాధించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. సింగరేణి సంస్థలో ప్రమాద రహిత పని వాతావరణాన్ని కల్పించి, ప్రతి ఉద్యోగి సురక్షితంగా విధులు నిర్వహించేలా చేయడమే ఈ సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం. గోవిందరావు ఎస్ ఓ టు జియం ,వి. రామకృష్ణ ఏజీఎం (ఈడఎం), కె. రాములు, ఏఐటిసి ఉపాధ్యక్షులు, సిహెచ్ . రాజయ్య ఐఎన్టియుసి నాయకులు, జి వి. విజయ్ కుమార్ డి జి యం ఆర్ జి-1, జి. లక్ష్మణ్ జివిటిసి మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక సోమవారం వేళ ప్రత్యేక పూజలు..
అన్నదాన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నవీన్ యాదవ్



హైదరాబాద్, నవంబర్ 16 (జూబ్లీహిల్స్, తెలంగాణ పత్రిక):

మొదటి కార్తీక సోమవారం సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ తన సతీమణితో కలిసి నియోజకవర్గంలోని పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనగర్ కాలనీ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి పూజలు చేసి ఆశీస్సులు పొందారు.ఎఅనంతరం అయ్యప్ప స్వామి ఆలయంలో మండల దీక్ష చేపట్టిన స్వాముల కోసం ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వెంగళరావునగర్ డివిజన్‌లోని డీటీఎచ్ దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలోనూ పాల్గొని అయ్యప్ప స్వాములకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కోసం ప్రజావాణిలో వినతిపత్రం



ఓదెల/నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి నుండి ఓదెల మీదుగా జమ్మికుంట వరకు నూతన బస్సు సర్వీసు మంజూరు చేయాలని కోరుతూ – సోమవారం కలెక్టర్ కార్యాలయం కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి మండల అధ్యక్షుడు సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి నుండి జమ్మికుంట వరకు ప్రయాణించే ప్రజలు ప్రస్తుతం బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ ఆటోలు, ప్రైవేట్ వాహనాలపై ఆధారపడి అధిక ఛార్జీలు చెల్లిస్తూ, ప్రాణాలకు తెగించి ప్రయాణం చేయాల్సి వస్తుంది. కావునపెద్దపల్లి పెద్దబొంకూర్ – కొత్తపల్లి – కొలనూర్ ఓదెల పోత్కపల్లి –గుంపుల – జమ్మికుంట వరకు బస్సు మంజూరు చేస్తే పై గ్రామాల ప్రజలతో పాటు, చుట్టుపక్కల అనేక గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. విద్యార్థులకు కాలేజీలకు వెళ్లడం సులభం అవుతుంది, రైతులకు మార్కెట్ కు వెళ్లడం సులభం అవుతుంది, ఉద్యోగులకు సమయానికి విధులకు హాజరు కావడం సాధ్యం అవుతుంది. కావున త్వరగా నూతన బస్సును మంజూరు చేసి, ప్రజల కష్టాలను తీర్చగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొలనూర్ బిజెపి ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, నిమ్మనపల్లి సర్పంచ్ పెద్దపల్లి మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రంక్ పెట్టెలు పంపిణీ చేసిన సర్పంచ్



ఓదెల/నవంబర్ 16 (తెలంగాణ పత్రిక)

ఓదెల: మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినిలకు ప్రభుత్వం సమకూర్చిన ట్రంక్ పెట్టలను పంపిణీ చేసిన సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ఎస్ ఓ జ్యోతి సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్ లో ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలని కల్పిస్తున్నందున పిల్లలు చదువు పై దృష్టి పెట్టాలని ప్రతి విద్యార్థిని శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని బాగా చదువుకుని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి అని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు స్థానిక శాసనసభ్యులు విప్ విజయరమణా రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఎస్ ఓ జ్యోతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



ఘనంగా మాజీ మంత్రి మదన్ మోహన్ 94వ జయంతి వేడుకలు

-విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు

-ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం

నంగునూరు, నవంబరు 16(తెలంగాణ పత్రిక):

మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ మదన్ మోహన్ 94వ జయంతి వేడుకలను సిద్ధిపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవకు అంకితమైన మదన్ మోహన్ ఆశయాలు, ప్రజల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజకీయాల్లో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలతో మమేకమై పనిచేసిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టాలనే సదుద్దేశంతో ప్రభుత్వ ఆసుపత్రిలో



అన్నదానం చేపట్టడం అభినందనీయమన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారితో వచ్చిన సహాయకులకు భోజనం అందజేశారు. సేవా కార్యక్రమాల ద్వారా మహనీయులను స్మరించు కోవడం నిజమైన నివాళి అని ఈ సందర్భంగా



నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సిద్ధన్నపేట సర్పంచ్ సంగు పురందర్ తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటాలి

-అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.

-ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లోగో, మస్కట్ పోస్టర్ ఆవిష్కరణ.

-క్రీడాకారులకు ఖేలో ఇండియా సర్టిఫికెట్లతో భవిష్యత్తులో మంచి గుర్తింపు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 16

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సూచనల మేరకు సోమవారం ఐ డి ఓ సి కార్యాలయాలో 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లోగో, మస్కట్ పోస్టర్లను జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి బి. అనూష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీన కేంద్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ఢిల్లీలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లోగో, మస్కట్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు . జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటడంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో పాల్గొన్న క్రీడాకారులకు లభించే సర్టిఫికెట్లకు భవిష్యత్తులో మంచి ప్రాధాన్యత ఉంటుందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా



వ్యాప్తంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌పై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో విద్యార్థులకు ఈ క్రీడా పోటీల ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, బస్టాండ్ ఆవరణలు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా ద్వారా కూడా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

గౌరవెల్లి పిల్ల కాలువ సర్వే నిలిపివేయాలి

-మా భూములు ఇప్పటికే కాలువలతో విభజించబడ్డాయి..

మరో కాలువ వద్దు: రైతుల ఆవేదన

ధర్మసాగర్, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జానకిపురం గ్రామంలో గౌరవెల్లి ప్రాజెక్టు పిల్ల కాలువ సర్వే పనులపై రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గతంలోనే గ్రామంలోని బతుకమ్మ చెరువుకు గౌరవెల్లి ఓపెన్ కెనాల్, నారాయణగిరి గ్రామానికి వెళ్లే కాలువ, దేవాదుల కాలువలు నిర్మించడంతో వ్యవసాయ భూములు పలు భాగాలుగా విడిపోయాయని తెలిపారు.తాజాగా మరో పిల్ల కాలువ కోసం సర్వే నిర్వహిస్తుండటంతో చిన్న, సన్నకారు రైతుల్లో ఆందోళన నెలకొందన్నారు. ఇప్పటికే ఉన్న కాలువల కారణంగా వ్యవసాయ భూముల సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, భూముల విలువపై కూడా ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.గ్రామంలో దేవాదుల నీటితో సాగునీరు పుష్కలంగా అందుబాటులో ఉందని, వరి పంటను సమృద్ధిగా సాగు చేస్తున్నామని తెలిపారు. అధిక నీటి కారణంగా భూములు వంపులు, దింపులకు గురవుతున్నాయని, వ్యవసాయ పనులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.నీటి అవసరం



ఉన్న ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలని, ఇప్పటికే నీరు సమృద్ధిగా ఉన్న తమ గ్రామంలో మరో పిల్ల కాలువ నిర్మాణం అవసరమా అనే విషయాన్ని అధికారులు పునఃపరిశీలించాలని కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తొట్టె మల్లేష్, తొట్టె శ్రీనివాస్, సమ్మయ్య,పొట్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వర స్వామి ఆలయంలో మొదటి కార్తీక సోమవారం శోభ... పోటెత్తిన భక్తులు!



వేములవాడ, నవంబర్, 16, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మొదటి కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది.తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు



చెల్లించుకున్నారు. ఆలయంలో అభిషేకాలు, అన్నపూజలు, నిత్య కళ్యాణం, చండీ హోమం, సత్యనారాయణ స్వామి వ్రతం, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు గండ దీపంలో



నూనె పోసి, ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రమాదేవి, ఏఈవో ప్రతాప్ నవీన్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వారి వెంట ఆలయ ఏఈవోలు, పర్యవేక్షకులు, సిబ్బంది ఉండి భక్తులకు సేవలు అందించారు.

ఈ-సర్వే అవగాహన సదస్సు



ఇల్లంతకుంట, నవంబర్ 16 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని జంగంరెడ్డిపల్లి, జవహర్ పేట్ గ్రామాలలో భూముల రీ-సర్వేను రెండు ప్రత్యేక బృందాలు నిర్వహిస్తున్నాయి.ఇందులో భాగంగా సోమవారం జంగంరెడ్డిపల్లి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎమ్మార్వో ఆర్. సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రీ-సర్వే ప్రక్రియ, దాని వల్ల రైతులకు కలిగే ప్రయోజనాల గురించి వివరంగా తెలియజేశారు.సర్వే సమయంలో రైతులు తమ భూమి హద్దులను చూపించాలని, సంబంధిత పత్రాలను అందుబాటులో ఉంచు కోవాలని అధికారులు సూచించారు. రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన

-ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-నర్సాపూర్ నియోజకవర్గంలో 3775 మంది లబ్ధిదారులకు రూ. 88,14, 400 లక్షల పింఛన్లు పంపిణీ

-కార్మిక ఉపాధి ,గనుల భూగర్భ,మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) నవంబర్ 17

సోమవారం నర్సాపూర్ పట్టణం లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో చేయుత పెన్షన్ లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి,పంపిణీ చేసారు.ఈ సభలో నర్సాపూర్ ఎమ్మెల్యే, సునీత లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని చిలిపిచేడ్ మండలంలో364 మందికి రూ.87,18,24, కౌడిపల్లి మండలంలో 598 మందికి రూ.13,91,568 చొప్పున, కుల్చారం మండలం 548 13,027,68 మంది మాసాయిపేట మండలం 263 మంది లబ్ధిదారులకు రూ.600208 నర్సాపూర్ 555 రూ 1276880,, నర్సాపూర్ మున్సిపాలిటీ -244 లబ్ధిదారులకు రూ.597904, శివంపేట మండలం 720 మంది లబ్ధిదారులకు రూ.1667520 , వెల్దుర్తి మండలం 483 మంది లబ్ధిదారులకు రూ.1105728 విలువైన పింఛన్లు మంజూరయ్యాయన్నారు. వీరిలో కల్లుగీత కార్మికులు 128 మంది, దివ్యాంగులు602 మంది, వితంతువులు 2635 మంది, ఒంటరి మహిళలు 366 మంది ఉన్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం బెస్మెట్ లెవల్ నిర్మాణం ఐతే ఇందిరమ్మ డబ్బులు విడతలు వారిగా లబ్ధిదారుకు బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు.. కాని, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుటకు ముందుగా బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. వివిధ కార్పొరేషన్ల ద్వారా కార్లు, ట్రాక్టర్లు పొందిన వారికి కూడా పెన్షన్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి వో శ్రీనివాస్ రావు, ఆర్డీవో రామకృష్ణ, జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు .



ఐజెయూ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ కు మెదక్ జిల్లా కు చోటు






-ఒకరు జాతీయ కౌన్సిల్, నలుగురు రాష్ట్ర కౌన్సిల్ కు ఎంపిక

-రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లీడర్లు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) నవంబర్ 17

ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజెయూ)జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ కు మెదక్ జిల్లా కు ప్రాధాన్యత దక్కింది. మెదక్ జిల్లా నుంచి ఒకరు జాతీయ కౌన్సిల్ కు, నలుగురు రాష్ట్ర కౌన్సిల్ కు ఎన్నికయ్యారు. ఇటీవల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్ లు నోటిఫికేషన్ విడుదల చేశారు.సీనియర్ జర్నలిస్ట్ బుచ్చన్న ఎన్నికల అధికారి గా వ్యవహరించగా మెదక్ జిల్లా నుంచి సీనియర్ జర్నలిస్ట్ పబ్బతి సురేందర్ రెడ్డి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్.

గోపాల్ గౌడ్ (దిశ), దౌలయ్య (నమస్తే తెలంగాణ)మహమ్మద్ రహ్మద్ అలీ (రాజ్ న్యూస్)భువన్ కుమార్ (సాక్షి టీవీ)లు నామినేషన్లు దాఖలు చేశారు. పోటీ లేకపోవడంతో వారంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బుచ్చన్న ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా జర్నలిస్ట్ నేతలు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పనిచేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హెల్త్ కార్డు మాదిరిగా అర్హులైన జర్నలిస్టులందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ని జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తెలిపారు.తమపై నమ్మకం ఉంచి ఎన్నికకు కృషి చేసిన యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి,మెదక్ జిల్లాలోని జర్నలిస్టులకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

జాతీయ పాత్రికేయ దినోత్సవం సందర్భంగా పాత్రికేయులకు లయన్స్ క్లబ్ ఘన సన్మానం

రాయికల్ మండల నవంబర్ 16(తెలంగాణ పత్రిక):

జాతీయ పాత్రికేయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రులకు ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ మాట్లాడుతూ ఎండనక, వాననక, రాత్రనక, పగలనక తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పాత్రికేయులు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో వర్ణనాతీతమని అన్నారు. ప్రజలకు సేవా కార్యక్రమాలను చేరవేస్తూ సమాజ అభివృద్ధికి పాత్రికేయులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధావేణి మురళి గౌడ్, బత్తిని భూమయ్య, మచ్చ శేఖర్, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, సామల సత్యనారాయణ, సంకోజి అశోక్, దాసరి గంగాధర్, కొయ్యడి మహిపాల్, గంట్యాల ప్రవీణ్, శేఖర్ ఇంజనీర్, జేఏసీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకర్, కోశాధికారి కడుకుంట్ల జగదీశ్వర్,సీనియర్ పాత్రికేయులు ముజఫర్, గుర్రాల వేణు, పటేల్



నరేందర్, నాగిరెడ్డి రఘుపతి రెడ్డి, గంగాధరి సురేష్, వాసం లింబాద్రి, సింగని శ్యామ్, అనుపురం లింబాద్రి,జేఏసీ సభ్యులు,లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ముఖ్యనాథస్వామి ఆలయంలో ఘనంగా తృతీయ వార్షికోత్సవ వేడుకలు

ధర్మసాగర్, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని పురాతన శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఆలయ పునఃవ్యవస్థాపకులు శివసాని ప్రవీణ్ రవీంద్ర ఆధ్వర్యంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేకువజామునే ప్రత్యేక పూజలు ప్రారంభించి రుద్రాభిషేకం, హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ ముఖ్యనాథేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం, ప్రసాద వితరణ, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ, అమరేందర్ రెడ్డి, పురావస్తు శాఖ ఏడీ దేవనగరి బుజ్జి, ఎంపీడీవో సదానందం, పంచాయతీ సురేష్ కుమార్, ఆలయ పునఃవ్యవస్థాపకులు శివసాని ప్రవీణ్ రవీంద్ర, గౌరవ సలహాదారులు గొట్టిముక్కుల సురేష్ కుమార్, దారపు చంద్రయ్య, వార్డు సభ్యులు ఎతిరాజుల



శోభా మల్లయ్య, వెల్దండి శ్వేత, మాజీ సర్పంచ్ చామల వాసుదేవరెడ్డి, గొనేల సమక్క రాజయ్య, గై కమల, మాజీ ఎంపీటీసీ పెద్ది శ్రీను, రాములు, రవీందర్ రెడ్డి, మారబోయిన యాదగిరి, ఎర్ర చేరాలు, వజ్ర రాజబాబు, మోడెమ్ రవి తదితరులు పాల్గొన్నారు.

రింగ్ రోడ్డు వెంటనే ప్రారంభించండి

-ప్రమాదాలకు నిలయంగా మారిన పాలమాకుల--ఓబులాపూర్ రహదారి

-రైతులు, ప్రయాణికుల ఇబ్బందులు పట్టించుకోరా..?

-- సర్పంచ్ ఓజోల్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వేణు చక్రవర్తి

నంగునూరు, నవంబర్ 16(తెలంగాణ పత్రిక):

అసంపూర్తిగా నిలిచి పోయిన రింగ్ రోడ్డు పనులతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పనులు ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని పాలమాకుల సర్పంచ్ పోతరబోయిన ఓజోల్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వేణు చక్రవర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనులు అర్ధాంతరంగా నిలిచి పోవడంతో ప్రజలకు రవాణా కష్టాలు తప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నంగునూరు మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో విలేకరులతో



మాట్లాడుతూ రింగ్ రోడ్డు పనులు పూర్తికాక పోవడంతో పాలమాకుల ఓబులాపూర్ మధ్య రహదారి పూర్తిగా కంకరతో దర్శనమిస్తోందని తెలిపారు. ఈ మార్గంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డుపై కంకర కారణంగా వాహనాలు అదుపుతప్పి జారిపడుతున్నాయని చెప్పారు. పలువురు ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ పంటను తరలించే సమయంలో రహదారి దుస్థితి తీవ్ర సమస్యగా మారిందన్నారు. గుంతలు, కంకరతో నిండిన మార్గంలో ధాన్యం నింపిన ట్రాక్టర్లు, ఇతర వాహనాలు ప్రయాణించడం కష్టతరంగా మారిందని వివరించారు. రహదారి సక్రమంగా లేకపోవడంతో రైతులు సమయం, శ్రమ వృథా చేసుకోవాల్సి వస్తోందని, ప్రమాదాల భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రజల భద్రత, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించాలని కోరారు. సిద్ధిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభ నిర్వహణకు ముందే రింగ్ రోడ్డు పనులను ప్రారంభించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, అధికారులు రహదారి దుస్థితిపై నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి సభకు ముందే పనులు ప్రారంభించకపోతే గ్రామస్తులు, రైతులు, ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రింగ్ రోడ్డు నిర్మాణ పనులకు మోక్షం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాకేశ్, నగేశ్ పాల్గొన్నారు.

భారత బ్యాడ్మింటన్ దిగ్గజం ప్రముఖ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ శ్రీ పుల్లెల గోపీచంద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు లక్ష్మీ నివాస్

కల్వకుర్తి నవంబర్ 16 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలంభారత బ్యాడ్మింటన్ క్రీడకు ప్రపంచస్థాయిలో విశేష గుర్తింపు తీసుకొచ్చిన ప్రముఖ క్రీడాకారుడు, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ కోచ్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత శ్రీ పుల్లెల గోపీచంద్ కి తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎంలక్ష్మీనివాస్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనివాస్ మాట్లాడుతూ, గోపీచంద్ క్రమశిక్షణ, కృషి, పట్టుదల, అంకితభావం దేశంలోని యువతకు ఆదర్శమని, ఆయన మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవిస్తూ భారత బ్యాడ్మింటన్ క్రీడకు, యువ క్రీడాకారుల అభివృద్ధికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. పుల్లెల గోపీచంద్ కి మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

జర్నలిస్ట్ ల కష్టాలు తెలుసు నావంతుగా సహకరిస్తా

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



రాయికల్ మండల నవంబర్ 16(తెలంగాణ పత్రిక):

రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ (జేఏసీ) కార్యాలయం లో జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాత్రికేయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకపోవడం జర్నలిస్ట్ ల పాత్ర కీలకం అని రెండు సార్లు శాసన సభ్యునిగా నియోజకవర్గ అభివృద్ధి గతంలో ఎవ్వరు చెయ్యలేని విధంగా చేసానని ప్రజల మద్దతుతో విమర్శలకు అభివృద్దే సమాధానం అని అన్నారు.రాయికల్ లో జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కావాలని స్వంత ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు చెయ్యాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ కోరగా విలేకరులకు ఇండ్ల స్థలాల అంశం పట్ల ప్రభుత్వం అనుకూలంగా ఉన్నప్పటికినీ ఇట్టి అంశం కోర్టులో ఉందని మరియు ఇట్టి అంశంపై పౌర సమాచార మంత్రి ప్రెస్ అకాడమీ చైర్మన్ దృష్టికి తీసుకపోవడం జరిగిందని మరియు ప్రెస్ క్లబ్ స్వంత భవనం ఏర్పాటు భూమి కొరత ఉన్నప్పటికినీ ఇట్టి అంశం పరిశీలిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగాజంగి నందున్న,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య ,కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్,గౌరవ అధ్యక్షులు సయ్యద్,ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్ ,యాచమనేని కిరణ్ రావు సంయుక్త కార్యదర్శి తిరుమల శంకరయ్య ,సీనియర్ జర్నలిస్ట్ లు గుర్రాల వేణు, నాగమల్ల శ్రీకర్,ముజాఫర్, పటేల్ నరేందర్, మచ్చ శేఖర్, నాగిరెడ్డి రఘుపతిరెడ్డి ,గంగాధరి సురేష్ ,వాసం లింబాద్రి ,అనుపురం లింబాద్రి జేఏసీ సభ్యులు ఎద్దండి జితెందర్ మాలావత్ వెంకటేష్ , చెలిమెల మల్లేశం గంట్యాల ప్రవీణ్ ,ఏనుగంటి రాజు ,గట్టుపల్లి నరేష్ ,కోమటి రెడ్డి కృష్ణా రెడ్డి ,కొండ కళ్యాణ్ గన్నవరం గంగాధర్ ,బెక్కం సుధాకర్ ,ఇర్ఫాన్, నాయకులు కోల శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే రాజారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోరహన్మండ్లు,మున్ను, తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన జిఎం(పర్సనల్) ఐఆర్ - పిఎం జి.వి.కిరణ్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 16



సింగరేణి ప్రధాన కార్యలయ జిఎం(పర్సనల్) ఐఆర్ ఉ పిఎం ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ ఉ పిఎం జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో సోమవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ ఉ పిఎం జి.వి.కిరణ్ కుమార్ ఏరియాల వారీగా నిర్ణీత సమయం లో అర్హులైన ఎన్సిడబల్యూఏ ఉద్యోగుల కు ఇవ్వవలసిన పదోన్నతులు (టైమ్ రేటెడ్, క్యాడర్ స్కీమ్) ఔట్సోర్సింగ్ కార్మికులకు చెల్లించిన లాభాల బోనస్ వంటి అంశాలపై సుధీర్ఘముగా చర్చించి తగు సూచనలు చేశారు. ఔట్సోర్సింగ్ కార్మికులకు చెల్లించవలసిన లాభాల బోనస్ ను ఇప్పటివరకు చెల్లించని కాంట్రాక్టర్లతో మాట్లాడి వెంటనే చెల్లించే లా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ ఉ పిఎం జి.వి.కిరణ్ కుమార్ తో పాటు, డిజిఎం(పర్సనల్) లు ఎస్.వేంకటేశ్వర రావు, బి.రాజగోపాల్,డివై.పిఎం వి.దేవేందర్ రెడ్డి అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

భీమేశ్వర ఆలయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన వేములవాడ డీఎస్పీ



వేములవాడ, నవంబర్, 16, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి. గీతే ఆదేశాల మేరకు, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ఆలయ పరిసరాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.?భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ ఈవో రమాదేవి తో డీఎస్పీ మాట్లాడారు.భద్రత కోసం అదనపు పోలీసు బలగాలు (ఎక్స్‌ట్రా ఫోర్స్) ఏమైనా అవసరమా అని ఆరా తీయడంతో పాటు, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశీలించారు

శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన డా. పగడాల

- నీరుకుళ్లలో ద్వార స్థాపన.. ఆత్మకూరులో శివపార్వతుల కల్యాణం



ఆత్మకూరు, నవంబర్ 16 (తెలంగాణ పత్రిక):



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఆత్మకూరు మండలంలో పర్యటించి పలు ఆలయ మహోత్సవాల్లో పాల్గొన్నారు. తొలుత నీరుకుళ్ల గ్రామంలో శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి ఆలయ ద్వార స్థాపన మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత మహాదేవ స్వామి పంచకూట శివాలయం రెండవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు సనాతన ధర్మానికి, భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తిభావం, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామాలు పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బలవంతుల రాజు, మాజీ జడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్, జిల్లా, మండల నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండ

-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-60 మంది లబ్ధిదారులకు రూ. 17.40 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన విప్

వేములవాడ, నవంబర్, 16, తెలంగాణ పత్రిక.



ఆపద సమయంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 60 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల 40 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ... అనారోగ్యంతో వైద్య చికిత్సలు చేయించుకుంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసాని స్తోందని పేర్కొన్నారు. ఆర్థిక స్థోమత లేక వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ, వారి కష్టాల్లో భాగ స్వామి అవుతోందన్నారు.ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిం చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు.

అన్నిదానాల్లో అన్నదానం ఎంతో గొప్పది





-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ అన్నదాన సేవా సమితి భవనాన్ని ప్రారంభించిన విప్

వేములవాడ,నవంబర్, 16 తెలంగాణ పత్రిక.

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధికి వచ్చే అయ్యప్ప మాలాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భోజనం, అల్పాహార వసతులు కల్పించడమే లక్ష్యంగా అయ్యప్ప అన్నదాన సేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేసుకున్న అన్నదాన భవన ప్రారంభ కార్యక్రమంలో విప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ....అయ్యప్ప మాలాధారణ చేసిన భక్తులకు ప్రతి ఏటా ఉచితంగా భోజన ప్రసాదం అందించడంతో పాటు, లోకకళ్యాణం, ప్రజల సుఖసంతోషాలు, ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు.వేములవాడ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, ఇతర జిల్లాలు, తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి కూడా అయ్యప్ప భక్తులు రాజన్న దర్శనానికి వస్తుంటారని తెలిపారు. అలాంటి భక్తులకు నిరంతరాయంగా అన్నదానం, అల్పాహార సేవలు అందించేందుకు సుమారు 60 మంది అయ్యప్ప భక్తులు ఒక ట్రస్ట్‌గా ఏర్పడి, కొన్నేళ్లుగా అద్దె భవనంలో సేవలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు..అయ్యప్ప అన్నదాన సేవా సమితి సభ్యులు సొంత భవనం నిర్మించుకునేందుకు ప్రభుత్వపరంగా స్థలం కేటాయించాలని కోరగా, వారి సేవా సంకల్పాన్ని గుర్తించి ప్రభుత్వం తరఫున స్థలం కేటాయించడం జరిగిందన్నారు. దాతల సహకారంతో సొంత భవనాన్ని నిర్మించుకొని భవిష్యత్తులో మరింత విస్తృతంగా అన్నదాన సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు.సుమారు 20 సంవత్సరాల క్రితం తాను దేవస్థానం చైర్మన్‌గా ఉన్న సమయంలో శివమాల ధరించిన భక్తులకు అన్నదానం, అల్పాహారం అందించేందుకు శివ సేవా సమితికి కూడా ప్రభుత్వ స్థలం కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. భక్తులకు సేవ చేయడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రోత్సహించడం మన సనాతన ధర్మంలో ఎంతో విశిష్టమైనవని అన్నారు.అన్ని దానాల్లో అన్నదానం అత్యంత పవిత్రమైనదని, ముఖ్యంగా దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు భోజన వసతి కల్పించడం ఎంతో పుణ్యప్రదమైన సేవ అని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. భక్తులకు అందించే ఆహారంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, పరిశుభ్రమైన వాతావరణంలో సేవలు అందించాలని ట్రస్ట్ సభ్యులకు సూచించారు. ఈ సేవా కార్యక్రమానికి దాతలు మరింతగా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రాచీన ఆలయాల అభివృద్ధి, జీర్ణోద్ధరణ, విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీర ప్రాంతంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తోందన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి సుమారు రూ.250 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రాబోయే గోదావరి పుష్కరాల కంటే ముందే ఆలయ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు.వేములవాడలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించడంతో పాటు, ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన దర్శనం, అన్నప్రసాదం, వసతి సౌకర్యాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.శివరాత్రి సహా వివిధ పర్వదినాల్లో వేములవాడకు వచ్చే వేలాది మంది భక్తులకు సేవా సమితులు, దాతలు స్వచ్ఛందంగా అన్నదానం, అల్పాహారం అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అయ్యప్ప అన్నదాన సేవా సమితి చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

పేదోడి సొంతింటి కలను సాకారం చేసిన ప్రజా ప్రభుత్వం







-తొర్రూర్ లో 280 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవం

-విశిష్ట అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేసిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

-ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

-స్థలదాతను శాలువాతో సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే..

-ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ - మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని దుబ్బా తండా 5వ వార్డు పరిధిలో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా నిర్మించిన 280 డబుల్ బెడ్‌రూం (2డీనఖ) ఇళ్లను ప్రారంభించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కి లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి డోలు చప్పుళ్లు, మంగళవాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. తమ జీవితాల్లో చిరకాల స్వప్నమైన సొంతింటి కల నెరవేరుతున్న ఆనందంతో లబ్ధిదారులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులకు పూలమాలలు, ఘన స్వాగతాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ ఽ మెజిస్ట్రేట్ కలిసి ఈ ఇళ్లను ప్రారంభించి అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అద్దె ఇళ్లలో, తాత్కాలిక నివాసాల్లో జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలకు ఈ ఇళ్ల మంజూరు ఎంతో ఊరటనిచ్చింది. సొంతింటి కల సాకారం కావడంతో లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసే ప్రక్రియలో చొరవ చూపుతూ, తమకు ఇళ్ల మంజూరు పత్రాలు అందించే కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, అది కుటుంబ భద్రతకు, పిల్లల భవిష్యత్తుకు, గౌరవప్రదమైన జీవితానికి పునాది అని పేర్కొంటూ ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేశారు. తమ జీవితాల్లో చిరస్మరణీయమైన రోజుగా ఈ రోజును గుర్తుంచుకుంటామని, సొంతింటిలో కుటుంబ సభ్యులతో కలిసి జీవించే అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కృతజ్ఞతలు, సంతోషం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

స్థలదాతను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ఈ కార్యక్రమంలో మరో విశేషంగా 280 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి స్థలం అందించిన స్థలదాతను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. సమాజ శ్రేయస్సు కోసం, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరేందుకు విలువైన స్థలాన్ని అందించడం అభినందనీయమని పేర్కొంటూ, స్థలదాతను శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజా ప్రయోజనాల కోసం భూమిని అందించి ఎంతోమంది పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజంలో సేవాభావంతో ముందుకు వచ్చే దాతలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి సహకారం మరింతమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వంతో పాటు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చే దాతల సహకారం ఎంతో విలువైనదని ఈ సందర్భంగా కొనియాడారు.

పండుగ వాతావరణంలో 280 కుటుంబాల ఆనందోత్సాహాలు

దుబ్బా తండా 5వ వార్డు పరిధిలో 280 డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రారంభోత్సవం, మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. ఎన్నో రోజుల నిరీక్షణకు తెరపడుతూ తమ సొంతింటి కల నెరవేరుతున్న తరుణంలో లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలతో సంతోషంగా జీవిస్తామని లబ్ధిదారులు తెలిపారు. ప్రజాప్రతినిధులకు, అధికారులకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, స్థానిక వార్డు కౌన్సిలర్ చపాల బాపు రెడ్డి, వార్డు కౌన్సిలర్లు పెద్దగాని కళావతి సోమన్న, ముద్దసాని సురేష్, భద్రు నాయక్, బసనబోయిన ఐలమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం అందించాలి

-పోలీస్ స్టేషన్‌లో కేసుల దర్యాప్తు, రికార్డులను పరిశీలించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, నవంబర్ 16 ((తెలంగాణ పత్రిక) ప్రతినిధి):





కామారెడ్డి జిల్లా జుక్కల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, సీసీటీఎన్ఎస్ పనితీరు, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా, క్రమ శిక్షణతో విధులు నిర్వహించాలని, విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్, దీర్ఘకాలిక పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నేరాల నియంత్రణకు బీట్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు. బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు పోలీసుల ఉనికి కనిపించేలా దృశ్యమాన పోలీసింగ్‌ను పెంచాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతిరోజూ నిర్వహించే రోల్‌కాల్‌లో సిబ్బందికి విధుల నిర్వహణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై సూచనలు ఇవ్వాలని తెలిపారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రతల పరిరక్షణలో సమన్వయంతో పనిచేస్తూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఎస్పీ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీల్లో బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి, బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జుక్కల్ ఎస్ఐ మురళి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇంటి స్లాబ్ కొరకు సిమెంటు అందజేత



కల్వకుర్తి నవంబర్ 16 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలానికి చెందిన కాశమని నరేష్ నరసింహ కి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ నిరుపేద కుటుంబాలకు ఇండ్ల నిర్మాణం లో భాగంగా ఇంటి స్లాబ్ కొరకు సిమెంటు అందజేయడం జరిగింది ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కటికేల శేఖర్ యాదవ్ మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ ముదిరాజ్ మాజీ సర్పంచ్ లలిత జోతయ్య ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్ మాజీ వార్డు సభ్యులు విటల్ ముదిరాజ్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడ్డం ఇందుప్రియ నియామకం

-నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు

(తెలంగాణ పత్రిక) నవంబర్ 16 కామారెడ్డి ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తనను నియమించిన పార్టీ నాయకత్వానికి గడ్డం ఇందుప్రియ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా మహిళా కాంగ్రెస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించడంతో పాటు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతానని పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కాంగ్రెస్ పార్టీకి విధేయతతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ మహిళా కార్యదర్శి పిడుగు మమత, మున్సిపల్ కౌన్సిలర్ తాటి లావణ్య, మాజీ కౌన్సిలర్లు సుగుణ, రంగ మాధవి, నిత్య, శిరీష, గీత, సంధ్య, రత్నమాల, పూర్ణిమ, లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన్ పరీక్షల్లో రబీంద్ర విద్యార్థుల ప్రతిభ



ముధోల్:16నవంబర్(తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన్ పరీక్షలో మండల కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన బి.సంజీవిని, సంజనలు గోవిజ్ఞాన్ పరీక్షల్లో లెవల్-2కు ఎంపికై నిర్మల్ జిల్లా తరఫున ప్రతిభ కనబరిచారు. ఇద్దరు విద్యార్థులకు కన్సొలేషన్ బహుమతితో పాటు రూ.1,000 నగదు పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. నిర్మల్ జిల్లా నుంచి పాల్గొన్న విద్యార్థుల్లో తమ పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి బహుమతులు సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. మొత్తం నలుగురు విద్యార్థినులు శ్రావణి, మనస్వి,సంజీవిని,సంజన పరీక్షలో పాల్గొనగా, ఇద్దరు కన్సొలేషన్ బహుమతులు, మరో ఇద్దరు ప్రతిభ పురస్కారాలు పొందినట్లు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కామారెడ్డి మెడికల్ కాలేజీ అభివృద్ధికి రూ.24.40 కోట్ల నిధులు





-32 పీజీ సీట్లు మంజూరు.. త్వరలో క్రిటికల్ కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రి ప్రారంభం

-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

(తెలంగాణ పత్రిక) నవంబర్ 16 కామారెడ్డి ప్రతినిధి:

కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.24.40 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వెల్లడించారు. సోమవారం మెడికల్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య విద్యను బలోపేతం చేయడంతో పాటు, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 175 ద్వారా ఈ నిధులను మంజూరు చేసిందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ భవనాలు, బాలుర, బాలికల వసతి గృహాలు, వంటశాల, భోజనశాల, ప్రిన్సిపాల్ నివాసం, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, మురుగునీటి కాలువలు, ప్రహరీ గోడ తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు వినియోగించనున్నట్లు వివరించారు. ఈ నిధులతో సివిల్ పనులకు రూ.84.96 లక్షలు, నీటి సరఫరా, పారిశుద్ధ్య పనులకు రూ.21.57 లక్షలు, రహదారులు, మురు గునీటి కాలువలు, ఇతర మౌలిక సదుపాయాలకు రూ.1.10 కోట్లు, విద్యుత్, ఇతర యాంత్రిక పనులకు రూ.17.78 లక్షలు, అదనపు సివిల్ పనులకు రూ.1.09 కోట్లు, ఇతర సదుపాయాల కల్పనకు రూ.1.10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రెండు లిఫ్టుల ఏర్పాటు సహా పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మెడికల్ కాలేజీకి 32 పీజీ సీట్లు మంజూరు కామారెడ్డి మెడికల్ కాలేజీకి అదనంగా 32 పీజీ సీట్లు మం జూరు కావడం సంతోషకరమని షబ్బీర్ అలీ అన్నారు. దీనివల్ల వైద్య విద్యలో ఉన్నత చదువులకు విద్యార్థులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని, భవిష్యత్తులో నిపుణులైన వైద్యులు తయారవడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కాలేజీకి అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి మెడికల్ కాలేజీలో చదువు తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన భోజనం అంది ంచాలని ప్రిన్సిపాల్, బోధనా సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, భవిష్యత్తులో పేద ప్రజలకు సేవలందించే నిబద్ధత కలిగిన వైద్యులుగా తీర్చిదిద్దాలని కోరారు. త్వరలో క్రిటికల్ కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రి ప్రారంభం కామారెడ్డి జిల్లా వైద్య రంగ అభివృద్ధికి మరో ముందడుగుగా త్వరలోనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా క్రిటికల్ కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు షబ్బీర్ అలీ తెలిపారు. ఈ సదుపాయాలు అందుబాటులోకి వస్తే అత్యవసర రోగులకు మెరుగైన చికిత్సతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పేద ప్రజలు వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజన ర్సింహకు కామారెడ్డి జిల్లా ప్రజలు, విద్యార్థులు, అధ్యాపకులు, వైద్య సిబ్బంది తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ ఉమారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్ అండ్ బీ అధికారులు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, వైద్య కళాశాల సిబ్బంది, నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

పట్టణ పద్మశాలి సంఘం, సిరిసిల్ల పట్టణ నూతన కమిటీ నియామకం



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 16:

పట్టణ పద్మశాలి సంఘం, సిరిసిల్ల రిజి. నెం. 590/2025 సోమవారం రోజు సిరిసిల్ల పట్టణం 32వ వార్డు కమిటీని ఏకగ్రీవంగా నియామకం చేసిన పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాదాస్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 32వ వార్డు కమిటీ వివరాలు: అధ్యక్షులుగా గౌడ కృష్ణ, తండ్రి: లింగయ్య, ఉపాధ్యక్షులుగా ఆమంచ సదానందం, తండ్రి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా చేరాల మహేందర్, తండ్రి: యాదగిరి, ఇప్పకాయల కైలాష్, తండ్రి విటల్, కార్యవర్గ సభ్యులుగా 1.కోమటి వేణు, తండ్రి జనార్ధన్, 2. సామంతుల శ్రీనివాస్, తండ్రి: సత్యనారాయణ, 3. గౌడ శ్రీరామ్, తండ్రి: లింగయ్య, ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ... నూతనంగా నియామకమైన ఈ 32వ వార్డ్ కమిటీ తక్షణమే విధుల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. పద్మశాలి సమాజాన్ని ఐక్యంగా ముందుకు నడిపించేందుకు, 32వ వార్డు పరిధిలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ సంఘంలో సభ్యులుగా చేర్పించే బాధ్యతను నూతన కార్యవర్గం సమర్థవంతంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. సమాజ అభ్యున్నతికి, సంక్షేమానికి నూతన కమిటీ ఎల్లవేళలా కృషి చేయాలని కోరారు.